జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | మంగళవారం 9 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని బయటపడేశాం



## ప్రకాశం సహా రాయలసీమ జిల్లాల్లో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు

## పరకామణిలో డబ్బులు కొట్టేస్తే చిన్న నేరం అని అంటారా?

## వైఎస్సార్‌సీపీ నేత జగన్‌పై సీఎం చంద్రబాబు ధ్వజం

## ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం

## మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

గత వైఎస్సార్‌సీపీ పాలనలో చేసిన తప్పిదాల వల్ల వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను బయపడేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. విభజన కారణంగా వ్యవస్థీకతంగా ఆంధ్రప్రదేశ్ కు ఇబ్బందులు వచ్చాయి. 25 ఏళ్ల క్రితం రూపొందించిన పాలసీల కారణంగా తెలంగాణా రాష్ట్రం ఇప్పుడు ఆదాయం సాధిస్తోంది. విభజన తర్వాత వ్యవస్థీకతంగా ఏపీకి వచ్చిన ఇబ్బందులను సరి చేసే సమయంలో వైసీపీ వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విద్యుత్ సహా వివిధ మౌలిక సదుపాయాలు కల్పించటం వల్ల పరిశ్రమల రంగంలో వద్ధి నమోదైంది. రాష్ట్రంలో నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్ లాంటి 10 సూత్రాలను సమర్ధంగా అమలు చేస్తున్నాం. బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో అగ్రిటెక్ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో రైతు సేవా కేంద్రం వారీగా వ్యవసాయ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాం. ప్రకాశం సహా 9 రాయలసీమ జిల్లాల్లో ఉద్యాన క్లస్టర్ గా తయారు చేస్తున్నాం. పరకామణిలో డబ్బులు కొట్టేసిన వ్యవహారాన్ని చిన్న నేరం అని చెప్పడాన్ని ఏమనాలి. కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోనే చోరీ జరిగితే అది చిన్నదని ఎలా సమర్థిస్తారు. కల్తీ నెయ్యి స్వామివారి ప్రసాదం తయారీకి సరఫరా చేసిన ఘటనను వెనకేసుకు వస్తారా. ఇలాంటి వాటిన సమర్థిస్తున్న వ్యక్తులు ప్రతిపక్షంలో ఉన్నారు. ఇలాంటి వారితో రాజకీయం చేయడానికి నాకు సిగ్గు అనిపిస్తోంది. అదేవిధంగా 2025%-%26 ఆర్ధిక సంవత్సరంలో రెండో త్రైమాసికానికి నమోదైన జీఎస్డీపీ వద్ధిరేటు%-% రంగాల వారీగా వెల్లడించిన - మిగతా3లో



## బెంగాల్ ఎలక్షన్స్ కోసమే "వందేమాతరం" స్టంట్

- వందేమాతరం అంటేనే ఓ చరిత్ర అని దేశంలోని కణం కణంలో అది జీవించే ఉంటుంది
- బెంగాల్‌లో త్వరలో జరగనున్న ఎన్నికల కోసమే కేంద్రం ఈ కొత్త స్టంట్ మ్నొదలుపెట్టింది
- వందేమాతరం పై చర్చ పేరుతో దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులపై ఆరోపణలు చేస్తున్నారు.
- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ



## వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది!

- తొలి రైలు నడిచేది ఈ మార్గంలోనే..!
- ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి
- తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది
- ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి



## జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు

- వందేమాతరంపై చర్చలో మోదీ
- కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దురదృష్టకరం
- జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారు
- గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చు

# మీ నిర్ణయాలు భేష్

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని ప్రశంసించిన ప్రధాని మోదీ




- ఇండిగో సంక్షోభం వేళ మంత్రి రామ్మోహన్ నాయుడికి ప్రధాని కితాబు
- సమయస్ఫూర్తితో వ్యవహరించారంటూ మోదీ నుంచి ప్రశంసలు
- విమర్శలను పట్టించుకోవద్దని రామ్మోహన్‌కు ప్రధాని సూచన
- ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

**అమరావతి**

ఇండిగో విమానాల సంక్షోభం నేపథ్యంలో విమర్శలు ఎదుర్కొంటున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి ప్రధాని నరేంద్ర మోదీ నుంచి పూర్తి మద్దతు లభించింది. ఈ క్లిష్ట సమయంలో సమర్థంగా వ్యవహరిస్తున్నారంటూ మంత్రి పనితీరును ప్రధాని స్వయంగా ప్రశంసించారు. ఇండిగో సమస్యపై రామ్మోహన్ నాయుడు సమయస్ఫూర్తితో వ్యవహరించారని, శాఖాపరంగా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్నారని మోదీ కితాబిచ్చారు. ప్రస్తుతం వస్తున్న విమర్శలు, ఆరోపణలను పట్టించుకోకుండా ముందుకు సాగాలని రామ్మోహన్ నాయుడికి ప్రధాని మోదీ సూచించారు. గత వారం రోజులుగా ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన వందలాది విమానాలు - మిగతా3లో

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు



- అమెరికాకు భారీగా పడిపోయిన చైనా ఎగుమతులు
- యూరప్, ఆస్ట్రేలియాకు గణనీయంగా పెరిగిన ఎగుమతులు
- చైనాపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఫ్రాన్స్ హెచ్చరిక

# పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించారు

- కోనసీమకు దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- రైతులతో మాట్లాడే సందర్భంలోనే అలా అన్నారని వివరణ
- ఆ వ్యాఖ్యల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టీకరణ
- తెలంగాణ ప్రజలంటే పవన్‌కు ఎంతో గౌరవం అని వెల్లడి
- ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దని సూచన




**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన "కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలింది" అనే వ్యాఖ్యలు ఎంతటి రాజకీయ దుమారం రేపాయో తెలిసిందే. తెలంగాణ మంత్రులు ముక్తకంఠంతో పవన్ వ్యాఖ్యలను ఖండించారు. విపక్ష నేతలు కూడా పలువురు పవన్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను కొన్ని వర్గాలు ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నాయని అన్నారు. పవన్ కల్యాణ్ ఎటువంటి దురుద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కేవలం రైతులతో మాట్లాడే సందర్భంలో మాత్రమే అలా అన్నారని వివరించారు. - మిగతా3లో

# తెలుగు రాష్ట్రాల్లో చలి పులి పంజా



# 37 మంది ఎమ్మెల్యేలు మారలేదు..

**విజయవాడ :** ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. శనివారం రోజున టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తోందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు.అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు..
పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

ఏపీలో జోనల్ వ్యవస్థ

ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది.మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట.అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, ఐ హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్.పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు.రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి..పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

# సాగర తీరంలో రియల్ బూమ్

**విశాఖపట్టణం :** సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తు?న్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్-సిటీ అప్‌గ్రేడ్‌లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన మేసన్‌లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా



దెబ్బతింటున్నాయని చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తు?న్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కేల్-అప్ అప్రెంటిస్‌షిప్‌లు, కాంట్రాక్టర్-ఇన్‌స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# సలసలగా మారుతున్న శింగనమల

**అనంతపురం :** శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వ్‌డ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని




పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చనని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.కానీ మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ సాకే శైలజానాథ్ వైసీపీలో చేరిన తర్వాత ఈ నియోజకవర్గంలో వైసీపీ మళ్లీ పుంజుకుంది. శైలజానాథ్ అక్కడే ఉండి ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని ఆయన కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఇక తాజాగా ఒక రైతు మరణించడంతో దానిపై కూడా వైసీపీ, టీడీపీ రాజకీయాలు చేశాయి. అరటి పంట వేసి నష్టపోయి రైతు చనిపోయాడని వైసీపీ నేతలు చెబుతుంటే, టీడీపీ నేతలు మాత్రం ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు. రైతు ఆత్మహత్య విషయంలోనూ వైసీపీ, టీడీపీలు రాజకీయంగా తమకు అనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నించాయి. రాష్ట్రంలో లేని విధంగా శింగనమలలో రాజకీయ వేడి మూడేళ్ల ముందే ప్రారంభమైంది.

## వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని బయపడేశాం

-మొదటిపేజీ తరువాయి

గణాంకాల వివరాలు ఇలా.. ఈ త్రైమాసికంలో వ్యవసాయం%-%అనుబంధ రంగాల్లో జీవీఏ విలువ రూ.1,25,571 కోట్లు, పరిశ్రమల రంగం విలువ రూ.86,456 కోట్లు, సేవల రంగం విలువ రూ.1,60,075 కోట్లు. పరిశ్రమల రంగంలో అనూహ్య ప్రగతి వచ్చింది. 2.78 శాతం నుంచి 12.20 శాతానికి వద్ధి పెరిగి... జాతీయ సగటును దాటింది. వ్యవసాయ రంగంలో 11.43 శాతం, హార్టీకల్చర్ 4.35 శాతం, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాల్లో 26.27 శాతం, లైవ్ స్టాక్‌లో 4.18 శాతం వద్ధి రేటు సాధించాం. వరి 3.64 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగా... గతంతో పోలిస్తే 23.95 శాత మేర వద్ధి వచ్చింది. అరటిలో అనూహ్యంగా 37.31 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. గతంతో పోలిస్తే ఇది 151.2 శాతం అధికం. మత్స్య దిగుబడి 17.30 శాతం, రొయ్యలు 27.09 శాతం మేర పెరిగింది. గుడ్లు 6.68 శాతం, మీట్ 7.95 శాతం పెరగ్గా... పాల దిగుబడి 3.62 శాతం తగ్గింది. పరిశ్రమల రంగానికి వచ్చే సరికి మొత్తంగా 12.20 శాతం వద్ధి నమోదుకాగా... ఇందులో మైనింగ్%-%క్వారింగ్‌లో 18.43 శాతం పెరిగింది. తయారీ రంగంలో రూ.41,201 కోట్ల విలువైన జీవీ నమోదు కాగా 11.66 శాతం పెరుగుదల ఉంది. నిర్మాణం రంగంలో కూడా పురోగతి వచ్చింది. 11.81 శాతం పెరుగుదలతో జీవీఏ రూ.28.625 కోట్లకు చేరింది. విద్యుత్ ఉత్పత్తిలో 19.12 శాతం వద్ధి నమోదైంది. 26,837 మిలియన్ యూనిట్లకు ఉత్పత్తి చేరుకుంది. అలాగే విద్యుత్ వినియోగం కూడా 4.17 శాతం పెరిగింది. ఆతిథ్య రంగంలో రూ.25,292 కోట్ల విలువైన జీవీఏతో 8.50 శాతం వద్ధి నమోదైంది. ఈ రంగంలో ట్రేడ్, మాల్స్, రెస్టారెంట్లలో 6.95 కోట్ల ఫుట్ ఫాల్. రవాణా, గిడ్డంగులు తదితర విభాగాల్లో రూ.24,927 కోట్ల జీవీఏతో 5.99 శాతం వద్ధి. 21.55 లక్షల వాణిజ్య వాహనాల రిజిస్ట్రేషన్ జరిగాయి. జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. అలాగే ఈ త్రైమాసికంలోనే 14.98 లక్షల మంది విమానాల్లో ప్రయాణించారు. రియల్ ఎస్టేట్ రంగంలో రూ.32,951 కోట్లతో 14.31 శాతం పెరుగుదల నమోదు. 2014%-%19 మధ్య జీఎస్డీపీ వద్ధి 13.49 శాతంగా నమోదు కాగా... 2019%-%24 మధ్య జీఎస్డీపీ 10.32 శాతానికి పడిపోయింది. మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది 2024%-%25లో రూ.15.93 లక్షల కోట్లతో 12.02 శాతానికి జీఎస్డీపీ పెరిగింది. అదే సమయానికి జాతీయ జీడీపీ వద్ధి 9.8 శాతంగా ఉంది. 2019%-%24 మధ్య వద్ధి రేటు పడిపోవడంతో రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ రాష్ట్రం నష్టపోయింది. 2014%-%19 వద్ధి రేటు తర్వాత కాలంలోనూ కొనసాగి ఉంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేది. తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది. 2014%-%2019 మధ్య 13.21 శాతం పెరగ్గా... 2019%-%24 మధ్య 9.8 శాతం మాత్రమే పెరిగింది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో 11.89 శాతం మేర తలసరి ఆదాయంలో పెరుగుదల నమోదైంది. రాష్ట్రంలో తలసరి ఆదాయం 2018%-%19లో రూ.1,54,031 ఉండగా, 2023%-%24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగింది. 2024%-%25 కల్లా ఇది రూ.2,66,240కి తీసుకువచ్చాం. ఇదే సమయంలో జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324గా ఉంది. 2014%-%19 మధ్య నమోదైన 13.49 శాతం వద్ధి రేటు కొనసాగితే... స్వర్ణాంధ్ర%-%2047 లక్ష్యం నాటికి రూ.292 లక్షల కోట్ల జీఎస్డీపీ, రూ.49 లక్షల తలసరి ఆదాయం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో చలి పులి పంజా

**హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా చలి గాలుల తీవ్రత పెరుగుతోంది. పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోయి సింగిల్ డిజిట్‌కి రావడానికి సిద్ధంగా ఉన్నాయి. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నాయి. ఇదే పరిస్థితి ఉత్తరాది రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా చలి పులి పంజా విసురుతుంది. ఉత్తరాది నుంచి చలిగాలుల తీవ్రత పెరుగుతుంది. ఉత్తర తెలంగాణకు కోల్డ్ వేవ్ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,, చలి బారి నుంఇ కాపాడుకునే అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచిస్తున్నారు. హైదరాబాద్‌లో చలి మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక ఏపీలో కూడా దాదాపు ఇదే పరిస్థితి ఉంది. సముద్ర తీర ప్రాంతాలు, గోదావరికి అత్యంత సమీపంలో ఉండే గ్రామాల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పర్యాటక ప్రదేశాలైన లంబసింగి, పాడేరు, అరకుల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించారు

-మొదటిపేజీ తరువాయి

ఈ చిన్న విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్‌కు తెలంగాణ ప్రజలపై ఎంతో ప్రేమ, నమ్మకం ఉన్నాయని నాదెండ్ల గుర్తుచేశారు. గతంలో అనేక సందర్భాలలో ఆయన తెలంగాణ ప్రజలను, వారి పోరాట స్ఫూర్తిని ప్రశంసించారని తెలిపారు. కాబట్టి, ఈ వ్యాఖ్యలను అపార్థం చేసుకోవద్దని, దీనిపై వివాదం సృష్టించవద్దని మంత్రి నాదెండ్ల కోరారు.

## మీ నిర్ణయాలు భేష్...

-మొదటిపేజీ తరువాయి

రద్దు కావడంతో దేశవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ అంశంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి క్రమంగా అదుపులోకి వస్తోంది. ఈ సంక్షోభంపై కేంద్రం తీసుకుంటున్న చర్యల గురించి మంత్రి రామ్మోహన్ నాయుడు నేడు రాజ్యసభలో వివరణ ఇచ్చారు. ఈ తరుణంలో స్వయంగా ప్రధాని మోదీయే ఆయనను ప్రశంసించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# భోగాపురం అలా...
# విజయవాడ ఇలా

**విజయవాడ :** భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్‌కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్‌వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం ఏళ్లకేళ్లు సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్‌తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ను ఒఓఖీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్‌గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్‌వే విస్తరణ చేసినా నిరుపయోగంగా పడిపోయింది. ఢిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ?హైదరాబాద్ రూట్‌లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్‌నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్‌లైన్‌లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# కలిసికట్టుగా కమిటీ నియామకాలు చేయండి

**- జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి.**

**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం మండలం చదిపిరాళ్ల గ్రామంలో కమిటీల నియామకం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి. వైయస్సార్ సిపి ఇన్ చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ వజ్రా భాస్కర్ రెడ్డి. జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. కమిటీ నియామకాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విధేయత కలవారికి చోటు ఇవ్వండి. మరో పార్టీ సానుభూతిపరులకు కమిటీ నియామకాల్లో చోటు కల్పించవద్దు. కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు జారీ చేసి గుర్తింపునిస్తుంది. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక పార్టీ గుర్తింపునిస్తుంది. పార్టీని పటిష్టం చేయడానికి వైయస్ గ్రామస్థాయి నుంచి కమిటీలను నియమిస్తుంది. వైయస్ జగన్ ను ముఖ్యమంత్రి చేసుకోవడానికి అహర్నిశలు క ృషి చేయాలి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కార్యకర్తలకు అన్ని రకాల అధికారాలు దక్కుతాయి. గతంలో కార్యకర్తలకు ఆను కు న్నంత చేయలేకపోయాం అన్న జగన్ మోహన్ రెడ్డి.భవి ష్యత్తు లో కార్యకర్తలకు తప్పక పార్టీ ఆదుకుంటుంది. పార్టీ కో సం కష్టపడిన వారికి ప్రభుత్వం ఏ ర్పడ్డాక రాష్ట్ర పదవుల కానీ గ్రా మస్థాయి పదవులు. గతంలో కొంత మంది టిడిపి సాను భూతి పరులకు పదవులు ఇచ్చి నష్టపోయాం. కూటమి ప్రభు త్వం ఏర్పడి దాదాపు 18 నెల లు కావస్తున్న ప్రజలకు చేసిం ది ఏమీ లేదు. ప్రశ్నిస్తే కేసులు పెట్టే పరిస్థితి కూటమి ప్రభుత్వానిది. కార్యకర్తలు అలాంటి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు పార్టీ అండగా తోడుగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 130 ఫిర్యాదులు పీ జీ ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందరరేగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిరీ?త గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు :

- పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేఛగో మా ద ృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.
- ప్రజల నుండి అందిన సద రు ఫిర్యాదులను నిరీ?త సమ యంలో చట్ట పరిధిలో పరిష్క రిస్తాం.
- ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ విన తులను విన్నవిం చుకున్నా రు. వాటిపై సంబంధిత పోలీస్ అ ధికారులతో జిల్లా ఎస్.పి నేరు గా మాట్లాడి సమస్యను చట ్టపరిధిలో పరిష్కరించాలని ఆదే శించారు.ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఇ.బా లస్వామి రెడ్డి, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.



# ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు టెట్ పరీక్ష

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు టెట్ (ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ పీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ - అక్టోబర్ 2025ను ఈనెల 10 వతేదీ నుంచి 21వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం జిల్లాలో 7 కేంద్రాలను ఎంపికచేయడం జరిగిందన్నారు. టెట్ పరీక్ష ప్రతిరోజు రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని, సెషన్ వన్ ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు, సెషన్ 2 మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్, డిఆర్ఓ, సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు నిర్వహించాలని, అభ్యర్థుల కోసం ఆర్టీసీ వారు సరిపడే బస్సులు ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో మెడికల్ అండ్ హెల్త్ వారు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని టెట్ పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఈఓ ప్రసాద్ బాబు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొనరు



# రైతులకు సకాలంలో యూరియా అందించాలి

- ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకంలో రాజాకీయ ఒత్తిడ్లు కారణంగా లబ్ధిదారులకు జరుగుతున్న అన్యాయం
- ఈ విషయంపై ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలి
- అర్హులైన ప్రతీ ఒక్కరికీ పి.ఎం. ఏ.వై .జి పథకాన్ని వర్తింపజేయాలి
- పలు గ్రామాల్లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ త్రవ్వకాలను నిలుపుదల చేయాలి
- పొందూరు రైల్వే స్టేషన్ కు వెళ్ళే రహదారి నిర్మాణం చేపట్టాలి
- నిమ్మతోర్లాడ గ్రామస్తులకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి త్రాగునీరు అందించాలి
- పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం జిల్లా పరిషత్ లో జరిగిన గ్రీవెన్స్ లో ఆమదాలవలస నియోజకవర్గం లో ఉన్నటువంటి పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సమయంలో రైతులకు యూరియా అందక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. దీని వల్ల రైతులు చాలా వరకు పంటలు నష్టపోయారన్నారు. రబీ కాలానికి రైతులకు ఎటువంటి యూరియా ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇల్లు లేని, ఇంటి స్థలం లేని వ్యక్తులకు, స్థలం , ఇండ్ల నిర్మాణం కొరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నియోజక వర్గం లోగల ఆమదాలవలస మండలం, సరుబుజ్జిలి మండలం, పొందూరు మండలం, బూర్జ మండలం లలో క్షేత్ర స్థాయిలో జరుపుతున్న సర్వేలలో సచివాలయ సిబ్బంది పై రాజకీయ ఒత్తిడిళ్లు తీసువస్తున్నారన్నారు. దీంతో ఎంతో మంది అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ,దీనిపై జిల్లా స్థాయి అధికారి తో విచారణ జరిపి, గ్రామాల్లో అవగాహన కల్పించి అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపజేయాలన్నారు. వీటితోపాటు పొందూరు మండలం,వి. ఆర్. గూడెం, లోలుగు గ్రామాలలో,ఆముదాలవలస మండలం, చిట్టి వలస గ్రామాల్లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని కోరారు.. పొందూరు మండలం లో కొంచాడ పంచాయతీ, యాగాటిపేట, లుట్ట పేట గ్రామాలకు రైల్వే బౌండరీ గుండా రోడ్డు నిర్మాణం చేయాలని పేర్కొన్నారు.వీటితోపాటు ఆముదాలవలస మండలం, నెలిపర్తి పంచాయతీ, సిరిసింపేట గ్రామం కు రోడ్డు నిర్మాణం చేయాలన్నారు.నిమ్మతోర్లాడ గ్రామం కు పక్కనే నాగావళి ఉన్నప్పటికీ ఆ గ్రామ ప్రజలు తాగునీటి కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,వారికి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేసి తాగునీరు అందించాలన్నారు. నియోజక వర్గం లో అర్హులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించలేదని, వారి పేర్లను ఆధారాలు తో కలెక్టర్ కు సమర్పించి వారికి న్యాయం చేయమని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చి నేటికి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న అర్హులకు కొత్త పింఛన్ మంజూరు చేయడం లేదని, తక్షణమే పింఛన్లు మంజూరు చేయాల న్నారు.ఈ కార్యక్రమంలో సువ్వారి తో పాటు పోతురాజు సూర్యరావు, పెడాడ వైకుంఠరావు,పైడి విజయ రమణారావు, చింతాడ శివ కుమార్, నిద్రబంగి తవిటి రెడ్డి,, ముల్లు ధర్మారావు, సూర.కిరణ్, యరగడ రాము, కోరాడ శ్రీనివాసరావు, కడగాన సింహాచలం, సబ్బి శాంతి స్వరూప్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్ని వీరులుగా ఎస్ కె పి ఎన్సిసి విద్యార్థులు




**గుంతకల్లు డిసెంబర్ (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న ఎన్సిసి విద్యార్థులు టి.మధు (బి ఎస్ సి), బి.మహేంద్ర (బీకాం) అగ్నివీరులుగా ఎంపికయ్యా రు. ఇండియన్ ఆర్మీలో భాగమైనటువంటి అగ్ని వీర్ ఉద్యోగానికి నిర్వహించే పరీక్ష, ఫిజికల్ మరియు మెడికల్ టెస్టులలో అర్హత పొంది అగ్ని వీరులుగా ట్రైనింగ్ పూర్తి చేశారు. టి.మధు 3 %జువీజు ఎవత్‌వతీ% భోపాల్ నందు ఏడు నెలల ట్రైనింగ్ పూర్తి చేసుకుని ఉత్తరప్రదేశ్ లోని మీరట్ 622 %జువీజు% బెటాలియన్ లో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది. బి. మహేంద్ర %వీజు+% బెంగళూరు నందు ఏడు నెలల ట్రైనింగ్ పూర్తిచేసుకుని పంజాబ్ లోని పటాన్ కోట్ 202 ఇంజనీర్ లో పోస్టింగ్ తీసుకోవడం జరిగింది. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ కళాశాల నుండి ఇదివరకే 12 మంది అగ్ని వీరు లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మధు, మహేంద్ర అగ్ని వీరు లుగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని చెప్తూ విద్యార్థులను అభినందించా రు. కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ బాలక ృష?, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, కామర్స్ శాఖాధ్యక్షులు రాఘ వేంద్ర ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కే గోపి నాయక్, డాక్టర్ ఆర్. నాగరాజు బసవరాజు, అల్తాఫ్, రిటైర్డ్ కామర్స్ అధ్యా పకులు అన్వర్ భాష, ఫిజికల్ డైరెక్టర్ కే.సురేష్,ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అందరూ మధు,మహేంద్ర లను అభినందించారు.

# హెూం మంత్రి జిల్లా పర్యటన

**- ఆహ్వానం పలికిన జిల్లా ఎస్పీ**



**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం విమానంలో కడప ఎయిర్ పోర్ట్ కు విచ్చేసిన రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

# ఎమ్మెల్యే సత్య ప్రభ మర్యాదపూర్వకంగా కలిసిన సిహెచ్సి సూపరింటెండెంట్ సౌమ్య



**కాకినాడ జిల్లా డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎ. సౌమ్యకు ఎమ్మెల్యే సత్య ప్రభ సూచించారు. సోమవారం పెదశంకర్లపూడి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ని ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని తదితరులున్నారు.

# పంటలను పరిశీలించిన: ఏడీఏ. మహమ్మద్ ఖాద్రి



**ఎమ్మిగనూరు డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో ని కె.నాగలాపురంలోని మొక్కజొన్న, మిరప, వరి పంటలను ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసయాధికారి శివశంకర్, వ్యవసాయ విస్తరణాధికారి నరసింహులు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వరి పంట కోత, కంకి దశలో ఉందన్నారు. ఈ పంటకు మాని పండు తెగులు ఆశించిందని అన్నారు. దీని నివారణకు ప్రొవిజినల్ ఒక మిల్లీ లీటరు, ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రాస్తారోకో




**తుగ్గలి డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండలంలోని సిపిఐ ఆధ్వర్యంలో బెంగళూరు టు మంత్రాలయం రోడ్డుపై రాస్తారోకో కార్యక్రమం చేపట్టిన సిపిఐ నాయకులు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె, హనుమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, పాల్గొని వారు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో అత్యధికంగా కంది పంట పండించిన రైతాంగానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కింటం 10000 చొప్పున కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తుగ్గలి మండలంలో అత్యధిక వర్షాలు కు కంది పంట పూత మొగ్గ రాలిపోవడం ద్వారా రైతుకు తగినంత దిగుబడి రాలేదు అని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కందుల మద్దతు ధర ఇవ్వాలని మరియు తుగ్గలి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని ప్రతి పంటకు మద్దతు ధర కల్పించి రైతన్నను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, ఉప్పర్ల పల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సూరారెడ్డి, రైతు సంఘం నాయకులు ఉమాపతి, కాశి, సిపిఐ నాయకులు వీరన్న ,రంగన్న, నరేంద్ర, చక్రి, నరసింహులు, ప్రతాప్, చిరంజీవి, లాల్ బాబు, రంగన్న, మరియు రైతులు పాల్గొన్నారు,

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన: మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు.!






**జి.కొండూరు:( డిసెంబర్ 08, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని... పినపాక గ్రామానికి చెందిన జి. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు సోమవారం ఉపాధి హామీ పనుల్లో భాగంగా సోమవారం ఉదయం నుంచి పంట కాలువల పూడికతీత పనులు మెదలు పెట్టి,కొబ్బరికాయ కొట్టి ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నే జి.కొండూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ....పంట కాలువల పూడికతీత తీయించడం జరుగుతుందన్నారు.అలాగే సంక్షేమం, అభివృద్ధి, కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అన్నారు.చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న ముఖ్యమంత్రి అన్నారు. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గరికపాటి స్వామిదాసు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ మోడి సుపరిపాలన కార్యక్రమంలో: రజక రాష్ట్ర పెడరేషన్ చైర్మన్ సావిత్రి




**ఎమ్మిగనూరు డిసెంబర్ 08(ప్రజా జ్యోతి ):** పట్టణం లో హెచ్ బి ఎస్ కాలనీలోని బిజెపి అసెంబ్లీ కార్యలయంలో బిజెపి నాయకులకు, ఎమ్మిగనూరు అసెంబ్లీకి సంబందించిన అన్ని మండలాల అద్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో సమావేశం దేశాయ్ గురురాజు రావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రజక రాష్ట్ర పెడరేషన్ చైర్మన్ సావిత్రి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మట్లాడుచూ ఈ నేల 12 వ తేధిన కర్నూలు లో జరిగే కార్యక్రమానికి ఎమ్మిగనూరు అసెంబ్లీ నుండి పెద్దసంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.ప్రతి అసెంబ్లీలో బిజెపి కార్యకర్తలకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి మాకు ఒక కన్వినర్ మరియు కోకన్వీనర్ పదవులకోసం అధిష్టానానికి సిఫారసు చెయ్యమని కొంతమంది కార్యకర్తలు కొరగా ప్రస్తుతం కన్వినర్ మరియు కోకన్వీనర్ పదవులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేవని గతంలోనే ఈ పదవులను బిజెపి అదిష్టానం రద్దుచేసిందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి దయాసాగర్, వెంకట శర్మ, నందవరం మండలాద్యక్షులు రాజశేఖర్ స్వామి, మాజీ కౌన్సిలర్ శిల్పీ బాస్కర్, బిజెపి నాయకురాలు మాదవి లత, ఎల్ ఎల్ సి కాలువ చైర్మన్ రామన్నగౌడు, బిజెపి జిల్లా మాజి ఉపాధ్యక్షుడు బి ఎల్ నారాయణ,కురువ బడే సాబ్, మండల ప్రధాన కార్యదర్శి, గాజుల సురేంద్ర 29 వార్డు ఇంచార్జీ, సినియర్ బిజెపి నాయకులు మెకానిక్ శ్రీను, కాసిం నాయుడు 6వ వార్డు ఇంచార్జ్, మజార లోకేష్ మాజీ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు, ఎస్ఎస్సి కాలనీ బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటి నాయకులు అబ్దుల్, గని, మరియు బిజెపి సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- రైతులకు యూరియా పంపిణీ చేసిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం పంచాయతీ బండిపాలెం గ్రామం లో గల రైతు భరోసా కేంద్రం వద్ద అర్హులైన రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పాల్గొని రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నా రు. రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రభుత్వం కూటమి అని పేర్కొన్నారు. వీటితో పాటు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న మీ కోసం పథకాన్ని శ్రీకారం చుట్టారన్నారు. వీటితోపాటు రైతులకు సరైన సమయంలో వారి అవసరాలకు అనుగుణంగా ఎరువులు , రైతు భరోసా వంటివి అందించిస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కా ర్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మురళీమోహన్ , వల్ల రమ ణ , హరి, వార్డు మెంబర్లు లంక రామారావు ,లంక రమణ ,కరిమజ్జి రమణయ్య , మీసాల చినసత్యం , అప్పల నాయుడు , జనార్ధన , పంపురెడ్డి అప్పలనాయుడు, చంటి, అగ్రికల్చరల్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది రైతన్నలు స్థానిక పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుగ్గలి నాగేంద్ర గారికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



**తుగ్గలి డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) :** కర్నూలు జిల్లాకుమ్మర శాలివాహన సంక్షేమ సంఘానికి నూతనంగా ఎన్నికైన కర్నూలు జిల్లా కమిటీ మరియు కర్నూలు నగర కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం కర్నూలు నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర గల మెగాసిరి ఫంక్షన్ హాల్ లొ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య ,శ్రీశైలం కుమ్మర నిత్య అన్నదాన సత్రం అసోసియేట్ అధ్యక్షులు పి.ఎస్ .అనంత రమణ నంద్యాల జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. మద్దయ్య, శ్రీశైలం నిత్యానంద సత్రం ప్రధాన కార్యదర్శి కె. నాగేశ్వరరావు మాజీ ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మన్న శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు పి.బి.వి.సుబ్బయ్య మరియు కె. సుధాకర్ హాజరైనారు. నూతనంగా ఎన్నికైన కర్నూలు జిల్లా కమిటీ సభ్యుల మరియు కర్నూలు నగర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ స్టేట్ డైరెక్టర్ పి.బి.వి సుబ్బయ్య చేయించారు.ఈ సందర్భంగా రవీంద్ర విద్యాసంస్థల అధినేత శ్రీ జి పుల్లయ్య మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కర్నూలు జిల్లా కమిటీ మరియు నగర కమిటీ సభ్యులు జిల్లాలోనే కుమ్మర్ల సమస్యల కొరకు పాటుపడాలని కుమ్మర్ల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అదేవిధంగా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి కులంలోని సీనియర్ నాయకులు తుగ్గలి నాగేంద్ర కు ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తుగ్గలి నాగేంద్ర తెలుగుదేశం పార్టీలో ఎన్నో సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని ఇంతవరకు కుమ్మర్లకు ఎమ్మెల్సీ పదవి దక్కలేదని, ఇటు కుమ్మర సంఘం లో కుమ్మరుల అభివృద్ధి కొరకు పాటుపడుతూ ,అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో కష్టపడుతూ పనిచేస్తున్న తుగ్గలి నాగేంద్ర కి కచ్చితంగా ఈసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరా రు.నంద్యాల జిల్లా అధ్యక్షులు కె. మద్దయ్య మాట్లాడుతూ బీసీ కులాల్లో జనాభాపరంగా 8వ స్థానంలో ఉన్న కుమ్మరి కులానికి కచ్చితంగా ఒక ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, అది మా నాయకుడు తుగ్గలి నాగేంద్ర కి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కర్నూలు జిల్లాకు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు .కె.సి నాగన్న మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని కుమ్మర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కుమ్మర్ల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. అదేవిధంగా మా రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దేశవ్యాప్తంగా విమాన రద్దులతో గందరగోళం

- వందలాది విమానాల రద్దుతో ఎయిర్ పోర్టులో నిలిచిపోయిన ప్రయాణికులు
- వైమానిక రంగం పతనం మంత్రి నిర్లక్ష్యమే
- ఇది యాదృచ్ఛిక సమస్య కాదు , నిర్వాహక వైఫల్యం
- విమానశాఖ మంత్రికి శాఖపై పట్టు ,అవగాహన లేకపోవడమే సంక్షోభానికి కారణాలు
- మాజీ స్పీకర్,వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం



**ఆముదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్ :** దేశ విమానయాన రంగంలో నెలకొన్న సంక్షోభంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ,ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కేంద్ర పౌర విమానయాన శాఖపై తీవ్రస్వరంతో ధ్వజమెత్తారు.వందలాది విమానాలు రద్దై దేశ వ్యాప్తంగా ప్రయాణికులు ఎయిర్పోర్టుల్లో నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.సంబంధిత మంత్రిత్వ శాఖ పరిస్థితిని ముందే అంచనా వేయలేకపోవడం ఘోర నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు.సోమవారం తన నివాసంలో మీడియాతో తమ్మినేని మాట్లాడారు.ఇది యాదృచ్ఛిక సమస్య కాదని,పూర్తిగా నిర్వాహక వైఫల్యం అన్నారు. విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, నిర్వహిస్తున్న శాఖపై పొట్టు లేకపోవడం, అవగాహన లేకపో వడం వంటివి,ఈ సంక్షోభానికి కారణాలుగా చెప్పవచ్చు న్నారు. దేశీయ విమానాల రవాణాలో 60 శాతం వాటా కలిగిన ఇండిగో ఒక్కసారిగా 2,100 పైగా విమానాలు రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా భారీ గందరగోళం ఏర్పడిందన్నారు కొన్ని రోజులు వరుసగా రోజుకు వెయ్యికి పైగా విమానాలు రద్దవ్వడంతో వేలాది ప్రయాణికులు ఎయిర్పోర్టుల్లో చిక్కుకు పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన అత్యవ సర ప్రయాణాలు నిలిచిపోయాయన్నారు.గంటల తరబడి క్యూలు, రీఫండ్లలో ఆలస్యం,టికెట్ ధరలు 3%-%5 రెట్లు పెరిగి భారం పెరగటం బాధాకరమన్నారు పైలట్ కొరత కొత్త ఎఫ్ డి పి ఎల్ నియమాలు, డీజీసీఏ అమలు చేసిన కొత్త విశ్రాంతి సమయ నిబంధనలకు అనుగుణంగా వ్యవస్థను మార్చడం లో ఇండిగో సంస్థ సరైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడంతోనే పైలట్ల కొరత తీవ్రతరం అయిందన్నారు. డీజీసీఏ లో 53% వరకు పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయన్నారు. బి సి ఏ ఎస్, ఏ ఏ ఐ లో కూడా సిబ్బంది కొరత ఏర్పడటం విమానయాన సంస్థ యొక్క పనితీరుకు నిదర్శనం ఎద్దేవా చేశారు.భద్రతా తనిఖీలు, ఇంజిన్ పరిశీలన, పైలట్ లైసెన్సింగ్ వంటి కీలక వ్యవస్థలు బలహీనపడటానికి ఇది ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. పి అండ్ డబ్ల్యు ఇంజిన్ సమస్య లతో దేశ ఫ్లీట్లోని 15%-%20% విమానాలు నేలకొరిగాయని గుర్తు చేశారు.ఫ్లైట్స్ సామర్థ్యం బలహీనపడిం దనటానికి ఇది నిదర్శనం అన్నారు.ప్రభుత్వం వైమానిక రంగాన్ని నడపలేకపోతోందని, ఇటువంటి చర్యలు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం యొక్క విమానయాన రంగం అపహస్యం పాలవుతుందన్నారు.టికెట్ ధరలు అమాంతం పెరిగినా, ఫేర్ కంట్రోల్ విధించడంలో వైఫల్యం కొట్టుకొచ్చి నట్లు కనిపిస్తుందన్నారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నాకే సమావేశాలు పెట్టడం అంటే ఇది రియాక్టివ్ అడ్మినిస్ట్రేషన్ అని తమ్మినేని మండిపడ్డారు.దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతిన్నా,కేంద్రమంత్రి స్పందన లేకపోవడం బాధాకరం అన్నారు విమానయాన రంగం పెరుగుతున్నా, దానికి అనుగుణంగా భద్రతా, పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం కాకపోవడం పెద్ద ప్రమాద సంకేతమని తమ్మినేని హెచ్చరించారు.కనీస పర్యవేక్షణా చేయలేని మంత్రిత్వ శాఖ వల్లే విమానయాన రంగం ఈ స్థాయిలో అవమానానికి గురైందని ఆయన అన్నారు.

## అధికారం శాశ్వతం కాదు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 8:** మండలంలో అంబెద్కర్ రాజ్యాంగం నడవటం లేదని,రెడ్ బుక్ పాలన నడుస్తుందని వైసీపీ మండల పార్టీ నాయకులు విమర్శలు చేశారు.సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు.ఇందులో కూటమి ప్రభుత్వ ఇబ్బందులకు గురైన కార్యకర్తలు తమ సమస్యలు తెలుపవచ్చని అన్నారు. అలాగే ఐ వి ఆర్ ఎస్ 040-49171718 నెంబర్ కు కాల్స్ ద్వారా కుడా సమస్యలు తెలుపవచ్చును అని తాండ్ర రాజేష్ అన్నారు.కుక్కునూరు చరిత్రలో దాడులు చేసే రాజకీయాలు లేవని,ఇప్పుడు కొత్తగా ప్రజలు చూస్తున్నారని అన్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కృష్ణంరాజు,రావి వినోద్, సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటి,వైకాపా మాజీ కన్వీనర్ నరసింహ రాజు,రాయి సత్యనారాయణ, భూపతి చిన్న రంగరాజు,సాదు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

- తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి




**దువ్వూరు, డిసెంబరు 08 ( ప్రజా జ్యోతి ) :** మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమస్యలను అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలని దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి అధికారులకు సూచించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల మండల అధికారులు అధికారులకు నీర్ణిత సమయంలో పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి,ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మీనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, ఆర్ఐ జాన్సన్ మరియు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు. మీకోసం కార్యక్రమంలో 8 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు.

# పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, రైతులను ఆదుకోవాలని ఆర్డీవోకు గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ

**గుంతకల్లు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** అరటి,పత్తి,మొక్క జొన్న, ఉల్లిగడ్డ పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయి,ఆత్మహ త్యలు చేసుకుంటున్నారు పై పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ ఆధ్వర్యంలో గుంతకల్లు రెవిన్యూ డివిజన్ (ఆర్డీవో) శ్రీనివాసులు కి గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇచ్చారు. సురేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాలలో రైతులు పండిస్తున్న అరటి, పత్తి, మొక్క జొన్న,ఉల్లిగడ్డలు పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలు కావడం జరుగుతున్నది. ప్రభుత్వం పై పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లో ఘోర వైఫల్యం చెందినది. దీని ఫలితంగా రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. వ్యాపారస్తులు మండి ఓనర్లు కుమ్మక్కై అరటి కిలో రూపాయి, రెండు రూపాయ లకు కొనుగోలు చేస్తుండడంతో పంట మీద పెట్టిన పెట్టుబడు లు కూడా రైతులకు గిట్టుబా టు ధరలు రాకపోవడంతో తోటలోని అరటిపంటను జెసిబి లతో తొలగించుకోవడం జరుగుతున్నది.దీనివలన రైతులు లక్షల రూపాయలు నష్టపోవడం జరుగుతున్నది. అరటి రైతుల పరిస్థితి దారు ణంగా ఉంటే బహిరంగ మార్కె ట్లో మాత్రం డజన్ అరటిపండ్లు 40 నుండి 50 రూపాయలకు వ్యాపారస్తులు అమ్ముతూ ప్రజలను రైతులను నిలువునా మోసం చేయడం జరుగుతున్నది. గుంతకల్లు లో ఉన్న అరటి మండి ఓనర్లు అరటిపండ్ల వ్యాపారం మీద లక్షలు రూపాయలు లాభాలను అర్జిస్తున్నారు. మార్కెట్లో పత్తి క్వింటా 5000 రూపాయలకు, మొక్కజొన్న క్వింటా 1500 నుండి 1700 రూపాయల వరకు,ఉల్లిగడ్డలు క్వింటా 550కు వ్యాపారస్తులందరూ సిండికేట్ గా ఏర్పడి ధరలను తగ్గించి రైతులతో అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి బహి రంగ మార్కెట్లో ఎక్కువ ధరల కు అమ్ముతూ లక్షల రూపాయ లు సొమ్ము చేసుకుంటున్నారు. దీనితో పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామంలో అరటి రైతు నాగలింగం తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకోవడం జరిగి నది. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో రైతులు మరింత నష్టపో వడం జరుగుతున్నది. ప్రభుత్వం ఇప్పటికైనా జిల్లా పరిస్థితిని అర్థం చేసుకొని పై పంటలు పెట్టి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలి, జిల్లాలో ని పంటలకు అన్నింటికీ పంటల భీమా ను అమలుపరచాలి, డ్రిప్ పరికరాలు కోసం అప్లై చేసుకున్న ప్రతి రైతుకు వెంట నే మంజూరు చేయాలి, వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి పంటల ధరలను తగ్గిస్తున్న వారి మీద కఠిన చర్యలు తీసుకుంటూ,పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి, అరటి రైతు ఆత్మహత్య చేసు కున్న నాగలింగం కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియాను ఇస్తూ వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి రాందాస్, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి బాషా,నారాయణ,రామంజి తదితరులు పాల్గొన్నారు.



# పరుగు పోటీలలో పతకాల వీరుడు గ్రామీణవాసి మొగలి వెంకటరామిరెడ్డి

**నందవరం డిసెంబరు 08 (ప్రజా జ్యోతి):** పరుగు పోటీలలో సౌత్ ఏషియన్ అథ్లెటిక్స్ గేమ్స్ లో కాంస్య పతకం సాధించి.ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో బంగారు పతకం సాధించి మొగలి వెంకట రామిరెడ్డి దేశానికే గర్వకారణంగా నిలిచాడు.వివరాల్లోకి వెళితే కర్నూలు జిల్లా నందవరం మండలం హలహర్వి గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి,ఉమా దంపతుల కుమారుడు మొగలి వెంకటరామిరెడ్డి పరుగు పోటీలలో భాగంగా నాల్గవ సౌత్ ఏషియన్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 సంవత్సరంలో కాంస్య పతకం మరియు 40వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 సంవత్సరంలో రెండు గోల్డ్ మెడల్ సాధించాడు.అలాగే ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో ఈనెల 4వ తేదీన 800 మీటర్ల పరుగు పోటీలో 1:51.62 సెకండ్లలో ముగించి మొదటి స్థానంలో బంగారు పతకం సాధించాడు.రాంచీ వేదికగా జరిగిన నాలుగో దక్షిణ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో 800 మీటర్ల పరుగు పోటీలో 1:52.37 సెకన్లలో ముగించి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించడం విశేషం.ఈ సందర్భంగా మొ గలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పతకాలను సాధించడంలో మా గ్రామానికి చెందిన కోచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో చిన్నప్పటి నుంచి శిక్షణ పొందానని కోచ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. దేశం కోసం మరిన్ని పతకాలు సాధించడానికి కృషి చేస్తానని మా గ్రామ ప్రజలు అభినందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అనంతరం కోచ్ మల్లికార్జున మాట్లాడుతూ నా శిక్షణ లో మొగలి వెంకట్ రామిరెడ్డి శిక్షణ పొంది పతకాలు సాధించడం నాకు ఆనందంగా ఉందని,గత మూడు సంవత్సరాల నుంచి నా ఆధ్వర్యంలో ఆర్మీ సోల్జర్స్ కు 26 మంది ఎంపికయ్యారని అన్నారు.2030 సంవత్సరంలోపు వంద మంది ఆర్మీ సోల్జర్ లను దేశానికి అందించడమే నా లక్ష్యమని తెలిపారు.అనంతరం పతకాలను సాధించిన మొగలి వెంకటరామరెడ్డిని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న,గ్రామ ప్రజలు అభినందించారు.



# దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ కమిటీల నియామకం ప్రారంభం



**దువ్వూరు,డిసెంబర్ 08 ( ప్రజా జ్యోతి )** మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు దువ్వూరు మండలంలో వైసీపీ గ్రామ పంచాయతీ కమిటీల నియామక కార్యక్రమం ప్రారంభించినట్లు మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామంలో గ్రామ కమిటీల పై వైసిపి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా నారుపల్లె అంకిరెడ్డి,మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కమిటీల నియామకం కీలకమని,పార్టీ శక్తిని గ్రామ పంచాయతీల దాకా విస్తరించేందుకు ఈ కార్యక్రమం మరింత దోహదపడుతుందని తెలిపారు. ఈనెల 18వ తేదీ లోపల మండలంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైసిపి మండల నాయకుడు నారుపల్లె అంకిరెడ్డి మరియు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహం అందజేత



**ఆళ్లగడ్డ డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** అహెూ బలం మూవీ ప్రొడ్యూసర్ శెట్టి విజయ్ కుమార్ సోమవారం నాడు అహెూబిలం లక్ష్మి నరసింహ స్వామి వారి విగ్రహాన్ని గుడి ప్రధాన అర్చకులు శ్రీ కిడాంబి వేణుగోపాల స్వామి వారికి అందచేయడం జరిగింది. ప్రధాన అర్చకులు శ్రీ కిడాంబి వేణుగోపాల స్వామి వేద ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ అహెూబిల నరసింహ స్వామి వారి సేవ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని నరసింహ స్వామి వారి అనుగ్రహంతో మున్ముందు ఇలాంటి కార్యక్రమా లు మరెన్నో చేబడతాం అని తెలియజేశారు.

# ఎరువులు దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ



**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి):** పులివెందుల సహాయ వ్యవసాయ సహాయకులు ఏవి. ప్రభాకర్ రెడ్డి జమ్మలమడుగు పట్టణంలో ఎరువుల దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఆయా రికార్డులను సరిగా ఉన్నాయా లేదా అని, రికార్డుల ప్రకారం స్టాక్ నిలువలను పరిశీలించారు. అనంతరం ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని డీలర్లకు ఆయన సూచించారు. లేనిచో డీలర్ల పై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు .వారి వెంట జమ్మలమడుగు ఏవో శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

# శానిటరీ వాహనాల మరమ్మతుల షెడ్డు నిర్మాణానికి భూమికి పూజ చేసిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో శానిటరీ మెరుగుపరచడం కోసం శానిటరీ వాహనాలు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయడానికి గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు ఉన్న మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ పక్కన 15 లక్షల రూపాయల నిధులతో మున్సి పాలిటీ వాహనాలు నిలుపుట కు మరియు మరమ్మత్తుల కోసం నూతన షెడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేస్తూ పనులు ప్రారంభించిన టిడిపి గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని శానిటరీ మెరుగుపరచడం కోసం వాహనాలు ఎప్పటికప్పు డు మరుమ్మత్తులు చేయడాని కి ఈ నూతన షెడ్డు నిర్మాం చేస్తున్నట్లు అలాగే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేటట్లు ఒక మెకానిక్ ను ఏర్పాటు చేయాలని అలాంటప్పుడే పెరుగుతున్న గుంతకల్లు పట్టణానికి సరైన శుభ్రత నిర్వహించగలమని అన్నారు. గుంతకల్లు పట్టణానికి ఉన్న ప్రధాన సమస్య శానిటైజేషన్. ఎలాగైనా సమస్యను చక్కదిద్ది ప్రజల మన్ననాలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయా మ్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది, మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా - పి ప్రభాకర్



**ఆళ్లగడ్డ డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల ఖో ఖో అసోసియేషన్ జిల్లా సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న పి ప్రభాకర్ చేస్తున్న సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా పి ప్రభాకర్ ని ఎన్నుకోవడం జరిగినది. వీరు 1993 సంవత్సరం లో ఆళ్లగడ్డలో ఖో ఖో ను ప్రారంభించిన వారు 2025 వరకు నిరంతరముగా ఖో ఖో క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఎంతో మంది క్రీడాకారులను ఆడించడంతోపాటు తన విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులుగా, డాక్టర్స్, పోలీస్ వ్యవస్థలోనూ , ఆర్మీ రంగంలోనూ వివిధ రంగాలలో స్థిరపడ్డారు కేవలం న్యాయామ ఉపాధ్యాయులుగా వందల కొద్దీ తన శిష్యులు స్థిరపడ్డారు గురువులకే - గురువుగా పిలువబడే ప్రభాకర్ కు భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు రావాలని శిష్య బృందం అభినందనలు తెలియ జేయడం జరిగింది.

# నీటి సమస్య పరిష్కరించాలని కమీషనర్ కు వినతి.




**గుత్తి డిసెంబర్ 8 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పై మాల వాడలో ముఖ్యంగా నీటి సమస్య తో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం వార్డు ప్రజలు మున్సిపల్ కమీషనర్ జబ్బర్ మియా కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. 2006వ సంవత్సరంలో సత్యసాయి వాటర్ పైప్ లైన్ వేయడం జరిగింది కానీ అప్పటినుంచి ఇప్పటివరకు ఆ పైపులానికి నీటి సరఫరా చేయడం లేదు కావున పైపులైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరా చేయాలని, ట్యాంకర్లు కూడా పైకి రాకపోవడం వల్ల ప్రజలు నెల రోజులకు ఒకసారి నీళ్లు రావడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వార్డుకి నీటి సమస్య తీర్చాలని తెలిపారు. అంతేకాక పై మాల వీధిలో రోడ్లు,వీధిలైట్లు వంటి అనేక సమస్యలు కూడ ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున,చిన్న వెంకటేష్, పరమేశ్, బేల్దారి చంద్ర, చింతలయ్య, కే.రాజు, రంగా,నీలావతి,లక్ష్మిదేవి,లాలమ్మ, కమల వార్డ్ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా త్వరలో వార్డు సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు.

# ప్రజాసక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:తంగిరాల సౌమ్య..!!



**నందిగామ/జి.కొండూరు:( డిసెంబర్ 08, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వర రావు):**నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం కాకాని నగర్ కార్యాలయంలో నియోజకవర్గంలో గల 44 మంది లబ్ధిదారులకు 26 లక్షల 76,793 రూపాయల చెక్కులను అందచేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ....ఆపదలో ఉన్నవారికి అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ సందర్భంగా నే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ నియోజకవర్గం కేంద్రం లో ఎమ్మార్వో కి వినతి పత్రంను సమర్పించిన ఉరవకొండ మండలం వైసిపి నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం రైతుల సమస్యల పై రైతు పండించిన పంటలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలనీ రైతులకు సంబంధించిలిపంట నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ మరియు రైతుల సమస్యలపై ఉరవకొండ ఎమ్మార్వో కి రైతు విభాగం నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతు విభాగం అధ్యక్షులు రాకెట్ల అశోక్, మోపిడి సిద్దార్థ, ఎంపీపీ నర్సింహులు,మండల కన్వీనర్ ఎర్రిస్వామి రెడ్డి,ఏసీ ఎర్రిస్వామి, కొడికి గోవింద్,విడపనకళ్ మాజీ జడ్పీటీసీ తిప్పయ్య,ముస్టూరు సర్పంచ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన మండల తాసిల్దార్ కే శ్రీనివాసులు



**ఎమ్మిగనూరు డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి ):** పట్టణంలోని స్థానిక మండల ఇన్చార్జి తాసిల్దార్ గా కే శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ శేష ఫణి కర్నూల్ కలెక్టరేట్ కు బదిలీ కావడంతో నందవరం మండల తాసిల్దార్ గా పనిచేస్తున్న కే శ్రీనివాసులు కి బాధితులు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## కడప కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి పర్యటన సానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి



**కడప ప్రజాజ్యోతి – కడప :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి శుక్రవారం ఉదయం 30వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లలో జరుగుతున్న సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.పరిశీలనలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో సామర్థ్య లోపాలు కనిపించడంతో, వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత సానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు పూర్తిగా శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ , సానిటేషన్ ఇన్‌స్పెక్టర్, సానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## భూపేష్ రెడ్డిని కలిసిన మత్స్య సహకారా సంఘాల సమాఖ్య లిమిటెడ్ చైర్మన్



**జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి చిన్నపుల్లయ్య ):** జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకారా సంఘాల సమాఖ్య లిమిటెడ్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్ జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన భూపేష్ రెడ్డికి కృతజ్ఞతలని ఆయన తెలిపారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మీకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల డైరెక్టర్లు బెస్త శ్రీనివాసులు, సంజీవరాయుడు, బాలుడు, బాలు, సురేష్ ,వెంకటేష్ రాంప్రసాద్ ను సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన: గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ హ్యాపీ హెూమ్స్ అపార్ట్మెంట్ నందు మున్సిపాలి టీ నిధులు 5 లక్షల రూపాయ లతో సిసి రోడ్డు, ఎంపీ నిధులతో డ్రైనేజీలు నిర్మాణా నికి 5 లక్షల రూపాయలతో మొత్తం పది లక్షల రూపాయల విధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ పనులు చేసి ప్రారంభించిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, 9వ వార్డ్ కౌన్సిలర్ రవికుమా ర్,ఇన్చార్జ్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ఇంటి ఇంటికి వెళ్ళి కోటి సంతకాల సేకరణ



**పోడూరు,డిసెంబర్8,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).న్యూస్:**మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ఇంటి ఇంటికి వెళ్ళి కోటి సంతకాల సేకరణలో భాగంగా పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం రావిపాడు గ్రామంలో వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసిపి జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా ఇంటి ఇంటికి వెళ్ళి కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా మల్లికార్జునుడు మాట్లాడుతూప్రైవేటీకరణ జరిగితేపేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుందన్నారు. ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందన్నారు. లక్ష కోట్లు విలువచేసే ప్రజల ఆస్తుల ప్రైవేటు పరం అవుతాయని,ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు.ప్రజా నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం, రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కుపై జరుగుతున్న దాడిగా మేం భావిస్తున్నాం అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదని అవి పూరిగా ప్రభుత్వ రంగంలోనే నడవాలన్నారు.ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలి.ప్రతి జిల్లాలో నాణ్యమైన వైద్య విద్య–వైద్య సేవలు అందించాలనే ఉద్దేశానికి భంగం కలగకూడదు.ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం కావాలన్నా రు.ప్రభుత్వం ఈ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, ప్రజా ఆస్తులు ప్రజలకే దక్కాలని, అందుకు అవసరమైన చర్యలు రాష్ట్రంలో రాజ్యాంగాధినేతగా మీరు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి అధ్యక్షులు వడ్డే సంజీవ్ కుమార్, బద్దా శరత్ కుమార్, నల్లి శ్రీను,జల్లి మురళీ కృష్ణ,బొంతు నరశింహారాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకే లాభదాయకం-నూతన విత్తన చట్టం బిల్లును దహనం చేసిన రైతు సంఘం నాయకులు




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి –కడప జిల్లా :** కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విత్తన బిల్లు–2025 పూర్తిగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడే చట్టమని, రైతులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించే విధంగా ఉందని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి తీవ్రంగా విమర్శించారు.సోమవారం సీకే దిన్నె మండలంలోని లింగారెడ్డిపల్లె గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన విత్తన బిల్లు కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లు లక్ష్యం దేశీ, విదేశీ కార్పొరేట్ విత్తన కంపెనీల లాభాలను రక్షించడం మాత్రమే అని,నకిలీ లేదా కల్తీ విత్తనాల వల్ల రైతులకు నష్టం జరిగినా కంపెనీలకు పరిహారం చెల్లించే బాధ్యత లేకుండా చేసిందని,రైతులకు పూర్తిగా వ్యతిరేకంగా, విత్తన కంపెనీలకు అనుకూలంగా ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు.అలాగే మాట్లాడుతూ, సీడ్స్ బిల్ 2025 రాష్ట్రాల హక్కులను హరించే, దేశంలోని ఆహార భద్రతను మరియు విత్తన స్వావలంబనను దెబ్బతీసే ప్రమాదకరమైన చట్టమని విమర్శించారు. ఈ బిల్లు భారత విత్తన రంగంపై బహుళజాతి కార్పొరేట్ కంపెనీల ఆధిపత్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.“రైతుల ఆర్థిక భద్రత, ఆహార భద్రత, వ్యవ సాయ భవిష్యత్తును పూర్తిగా పట్టించుకోకుండా మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నది” అని ఆరోపించారు.విత్తన చట్టం బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు .నిరసన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, మండల అధ్యక్షులు%–%కార్యదర్శులు చిన్నసిద్ధయ్య, శ్రీనివాసులుపెడ్డి, అనేకమంది రైతులు పాల్గొన్నారు

## సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి.

**సిపిఎం వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి డిమాండ్.**





**పత్తికొండ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** సహకార సంఘం ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పత్తికొండ పట్టణంలోని స్థానిక కేడిసిసి బ్యాంక్ ముందు సహకార సంఘం ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మనోహర్ నాయుడు అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య,సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, రైతు సంఘం సీనియర్ నాయకులు రంగారెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జీవో నెంబర్ 36ను వెంటనే పూర్తి అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని జీతభత్యాలు డ్యూటు పద్దులు రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2019 తర్వాత సహకార సంఘం లో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులైజేషన్ చేయాలని పి ఏ సి ఎస్ ల ద్వారా కాకుండా డిసిసిబి ల ద్వారా రైతులకు డైరెక్ట్ గా రుణాలు ఇస్తున్నారని దీనివల్ల పిఎసిఎస్ నిర్వీరం అయిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. 2019 మరియు 2024 పెండింగ్లో ఉన్న వేతన సవరణ వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలు వరకు ఆరోగ్య భీమ కల్పించాలని వారు తెలిపారు. గ్రాజువిటీ చట్టాలకు అనుసంధానంగా వారికి వర్తించేలా చూడాల న్నారు. అనంతరం కేడీసీసీ బ్యాంక్ ఇన్చార్జి మేనేజర్ మల్లికార్జున కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మారెళ్ళ సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, ప్రజానాట్య మండల జిల్లా నాయకులు పి.కాసన్న, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కారన్న, డివైఎఫ్ఐ నాయకులు సంజీవ, పెద్ద ఈరన్న, ఏఐటియుసి నాయకులు రంగన్న, నెట్టకంటయ్య, గురుదాసు, సహకార సంఘం యూనియన్ నాయకులు రహంతుల్లా,గిడ్డయ్య నాయుడు ఎర్రి స్వామి మల్లికార్జున, యేసు ప్రవక్త,అన్ని సంఘాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన అఖిలభారత పులుల అంచనా ప్రక్రియ.





**రుద్రవరం డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం నల్లమల అడవుల్లో అఖిలభారత పులుల అంచనా ప్రక్రియ పూర్తయినట్లు రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూఅఖిల భారత పులుల అంచనా 2026 లో భాగముగా నల్లమల అటవి ప్రాంతములోని రుద్రవరం అటవిక్షేత్రం పరిధిలో డిసెంబర్1 నుంచి నేటికీ పులుల గణన ప్రక్రియ పూర్తి అయింది. ఇంధులో ఫేస్ 1 లోని 8 రోజుల ప్రోటోకాల్ లో భాగముగా మొదటి మూడు రోజులు ప్రతి బీట్ పరిధిలో రోజు 5 కిమీ చొప్పున మొత్తం 15 కిమీ కాలి బాటన నడుస్తూ అటవీ సిబ్బంది మాంసహార జంతువులు అయిన పులి , చిరుత , ఎలుగు బంటి, రేసుకుక్క , అడవిపిల్లి వంటి వాటి యొక్క ప్రత్యక్ష ఆనవాలు మరియు పరోక్ష ఆనవాలు అయినటు వంటి పెంటికలు,పాదముద్రలు, చెట్లను గీకినా గుర్తులను సేకరించడం జరుగుతోంది. శాఖహర జంతువులను గుర్తించెందుకు ప్రతి బీట్ పరిధిలో గత 3 రోజులు నుంచి ఉదయాన్నే ట్రాన్సక్ట్ లైన్ లో 2 కిమీ ఒకే దిశగా కాలి బాటన నడుస్తూ దుప్పి, అడవి పంది, కొండగొర్రె, కణితి వంటి శాఖహర జంతువులను మరియు వాటి పెంటికలను అటవీ సిబ్బంది నమోదు చేసి అటవీ ప్రాంతం సహజ ఆవాసం ను అంచనా వేయుటకు వృక్ష సంపదను, గడ్డి ఔషద మొక్కలను ఎం – స్ట్రీప్స్ యాప్ లో నమోదు చేయడం జరుగుతుంది. ఇందులో రాబందుల మరియు ఇతర జాతుల పక్షుల కొరకు కూడా సర్వే చేయడం జరుగుతుంది. ఈ సారి ఏ ఐ టి ఈ 2026 లో మెగా హెర్బీవోర్ జాబిత లో అడవి దున్న ను కొత్తగా చేర్చటం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో నెం. 36 వెంటనే అమలు చేయాలి

**- 2019,2024 తాలూకు పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలి**

**- చట్ట ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలి**

**- జిల్లా డి.సి.సి.బి మేనేజర్ కు వినతిపత్రం అందజేత**

**- జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ వై పాపినాయుడు**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**జీవో నెంబర్ 36 వెంటనే అమలు పరిచి , 2019,2024 తాలూకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి ,అప్పటివరకు మధ్యంతర భృతి అమలు చేయాలని జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ ,పొందూరు పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు కోరారు. సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు పొందూరు మండల కేంద్రంలో డి.సి.సి.బి బ్యాంక్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం మేనేజర్ సౌజన్యకు సహ ఉద్యోగులతో కలిసి తమ సమస్యల పట్ల వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యు టీ సిలింగ్ విధించి 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నార న్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలు పరచి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేయాలని కోరారు. వీటితోపాటు సహకార సంఘా లలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు అమ లు అయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు అమలు చేయాలని తెలిపారు. ఉద్యోగులకు 5 లక్షల కంటే తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి , సర్వీస్ లో ఉండగా మర ణిస్తే ఆ ఉద్యోగి కుటుంబానికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. వీటితోపాటు వివిధ రకాల సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలపై వచ్చే సోమవారం నాడు కలెక్టర్ ముందు , అనంతరం 29 న విజయవాడ నందు ధర్నా చేపట్టనున్నామని ఈ సందర్భంగా తెలిపారు.






# ఉల్లి పంట రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- కడప జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షుడు ఏ.వి.రమణ**



**దువ్వూరు, డిసెంబరు 08 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రైతు సేవా సమితి ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను తహసిల్దార్ సంజీవ రెడ్డి వినతి పత్రం ఇచ్చారు.రాష్ట్రంలో ఈ సంవత్సరం ఖరీఫ్ కాలంలో కడప జిల్లాలో కురిసిన అధిక వర్షాలను తట్టుకొని ఉల్లి పంటను పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఉల్లి రైతుకు ప్రతి హెక్టార్కు 50 వేల రూపాయలు సహాయం అందిస్తామని ప్రకటించి రెండు నెలలు పూర్తితున్న ఇప్పటివరకు ఒక్క రైతు కూడా ఒక్క రూపాయి ఇవ్వకపోవడం చాలా దారుణమని.ఇచ్చిన హామీని అమలు చేసి రైతును ఆదుకోవాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏ వి.రమణ, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు దువ్వూరులో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి ఉల్లి రైతుకి ఇచ్చిన హామీని అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు గ ఉల్లి రైతుకి ఇచ్చిన హామీని అమలు చేసి రైతును ఆదుకోవాలని సమస్య పరిష్కారం అయ్యేవరకు రైతు సేవా సమితి రైతులు, ప్రజా సంఘాలతో కలిసి దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈనెల 15వ తేదీన రైతు సేవాసమితి ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరుగుతున్నందున దువ్వూరు మండల ఉల్లిరైతులు, రైతు శ్రేయోభిలాషులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమణ కోరారు.ఈ కార్యక్రమంలో అర్ధాకుల కృష?య్య, కటారు రాఘవేంద్ర, అర్ధాకుల పట్టాభి రామయ్య, కడియం సీతారాముడు పాల్గొన్నారు.

# ప్రమాదంలో చిన్నారులు-పాఠశాల పరిస్థితిపై ఉపాధ్యాయుల ఆవేదన









**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబరు 8:** గుడిబండ, మండలం పరిధిలో జమ్మలబండ పంచాయతీ పరిధిలోని కదుపులయ్యపాళ్యం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న 25 మంది విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలేఖరులతో మాట్లాడుతూ "మన పిల్లలు ఉపయోగించే బాత్రూంలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయి. పాఠశాల ప్రాంగణంలో పెద్ద చెట్లు పెరిగిపోవడంతో పాములు, ఇతర విషపూరిత జంతువుల భయం నెలకొంది. పిల్లలు బయటకు వెళ్లిన ప్రతిసారీ ప్రమాదమే," అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని ఆయన వాపోయారు. ఉపాధ్యాయు రాలు రతన మాట్లాడుతూ "పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే పెద్ద చెట్లను తొలగించి, పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి, పరిశుభ్రతతో కూడిన బాత్రూం సౌకర్యం కల్పిం చాలి" అని విజ్ఞప్తి చేశారు.స్థానికులు, తల్లిదండ్రులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# కడప నగరపాలక సంస్థ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)



**ప్రజాజ్యోతి కడప డిసెంబర్ 8 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ఎన్. మనోజ్ రెడ్డి ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పిజిఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార ) కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ స్వయంగా స్వీకరించి, వాటిపై సంబంధిత శాఖాధికారులతో సమగ్రంగా సమీక్ష జరిపారు. ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు."ఏ విభాగానికి చెందిన సమస్యైనా తక్షణమే స్పందించి, నాణ్యమైన సేవలను నగర ప్రజలకు అందించడమే పిజిఆర్ఎస్ వేదికకు ముఖ్య ఉద్దేశ్యం" అని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ చెన్నకేశవ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శ్రీమతి శైలజ, హెల్త్ ఆఫీసర్ రమేష్ తో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలకల పంపిణీ.



**రుద్రవరం డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరంలోని మెయిన్ పాఠశాలలో సోమవారం పలకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రుద్రవరం గ్రామానికి చెందిన దాత మొల్కా గురుశంకర్ ఆర్థిక సహాయంతో దాదాపు 110 మంది కి పైగావిద్యార్థులకు పలకల పంపిణీ చేశారు. టిడిపి నాయకులు ఎల్వి రంగయ్య, అల్లడి చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు పలకలు లేక ఇబ్బంది పడుతుండడంతో గుర్తించి దాత వారికి పలకలు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏసుదాసు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా,పోట్లదుర్తి గ్రామంలో ఇటీవల పరమపదించిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం. రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, సి. ఎం. రమేష్ ని అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు.

# శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ



**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రతి సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నప్రసాద సేవ ఈ సోమవారం శ్రీ ఈవెంట్స్ అండ్ ప్లానర్స్ ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్స్ అండ్ ప్లానర్స్ వారు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాల నుండి శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు ప్రతి సోమవారం ఎంతోమంది ఆకలి తీరుస్తున్నారని ఇది అభినందనీయమని వివరించారు. వారి సేవా కార్యక్రమాలు చూసి తాము భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో ఈ వారం తాము కార్యక్రమానికి సహకారం అందజేశామని తెలిపారు. శివోహం వారి సేవలు మరింత కాలం నిరాటంకంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం




**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందు సాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఇంద్రధనస్సు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విభిన్న ప్రతిభావంతుల నాయకులు మండల నాయకులు పాల్గొనడం జరిగింది. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని సంక్షేమ పథకాలు అవకాశం కల్పించాలని ఈ కార్యక్రమంలో గౌసిపీర్ హనుమంతు సావిత్రి కృష్ణవేణి మాబు అంజలి సుబ్బయ్య దివ్యాంగులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ రంగయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపిన శెట్టూరు మండల నాయకులు.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 8,( ప్రజా జ్యోతి). :** శెట్టూరు మండలానికి చెందిన వైఎస్సార్సీపీ పార్టీ నాయకులకు నేడు పార్టీలో సముచిత స్థానం లభించింది.పార్టీ అధిష్టానం తాజాగా ప్రకటించిన కమిటీలలో పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారు.ఇందులో భాగంగా శెట్టూరు మండలానికి చెందిన నాయకులలో,వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా టైలర్ వన్నూరుస్వామి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా లింగప్ప,ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీగా శ్రీనివాసులు,విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులంతా కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో శెట్టూరు మండల కన్వీనర్ ఎంఎస్. హనుమంతరాయుడు,ఎంపీపీ సోమనాథరెడ్డి,బూత్ కమిటీ కన్వీనర్ దొడ్డ తిప్పేస్వామి లతో కలిసి కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త,మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.తమకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి,రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని వారు తలారి రంగయ్యకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం ఆలస్యం చేయొద్దు: కలెక్టర్



**బాపట్ల డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజా సమస్యల పరిష్కారమే మాకు ప్రాధాన్యమని, అర్జీలను నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్, వినోద్‌కుమార్ వాసుదేవ హెచ్చరించారు. సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజా ఫిర్యాదులను సమీక్షించారు. అర్జీలు ఆన్‌లైన్‌లో పంపినా పట్టించుకోని అధికారులు ఉన్నారని పేర్కొన్న కలెక్టర్, అలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మండలాల వారీగా అర్జీల పెరుగుదలపై సమీక్షిస్తూ మార్టూరు మండలంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. కొన్ని మండలాల్లో అర్జీల ప్రీ ఆడిట్ సరిగా జరగకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, అర్జీదారులకు సమస్య క్లియర్‌గా అర్థమయ్యే విధంగా నాణ్యమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు. ముఖ్య ప్రజాప్రతినిధుల నుండి వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు, కార్యాలయాల పనితీరుపై ప్రజాభిప్రాయం సేకరణ చేపట్టిందని, దీనిపై అధికారులు పూర్తి సమాచారంతో ఉండాలని, ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వని అధికారులపై క్రమశిక్షణా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలంటే ప్రతి విభాగం చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డాక్టర్ విజయమ్మ, లవన్న తదితరులు పాల్గొన్నారు.

# కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలి - సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు



**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపో ర్టర్ :** విద్యార్థులు కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని సైకాలజీ లెక్చరర్ నాగేశ్వరరావు సూచి ంచారు. సోమవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి కార్యాలయం లో టెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యా ర్థులకు శాసనమండలి మాజీ సభ్యులు, జెవివి రాష్ట్ర అధ్య క్షులు కె. ఎస్. లక్ష్మణరావు ప ంపిన సైకాలజీ మెటీరియల్స్ ను సైకాలజీ ఎక్స్పర్ట్స్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు విద్యార్థులతో మాట్లాడుతూ క్వశ్చన్ పేపర్ అప్లికేషన్ ఓరియెంటెడ్ గా వస్తోందని, కాన్సెప్ట్ ను పూర్తిగా అవగాహన చేసుకొని చదవాలని ఈ మెటీరియల్ ను అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూ చించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరును ప్రభుత్వం విడుదల చేయాలని, ఉద్యోగాల ఇవ్వలేని స్థితిలో నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.రాష్ట్ర కమిటీ సభ్య రాలు సునీత, ప్రధాన కార్య ర్శి రాజేష్, కళ్యాణ్ కృష్ణ, కో ఆర్డినేటర్ బాల నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ లను అందజేసిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 8,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండలంలోని మొన్న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా సురేంద్రబాబు కళాశాలను విచ్చేశారు,అక్కడున్న విద్యార్థులు అందరూ కూడా మాకు కంప్యూటర్ లు లేవు సార్ మాకు కంప్యూటర్ లు అందజేయాలని సురేంద్రబాబుని అడిగిన వెంటనే సురేంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారంగా నేడు ఎస్ఆర్సి ట్రస్ట్ తరపున 10 కంప్యూటర్లను కళాశాలకు అందజేయడం జరిగినది. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉండాలని అనుక్షణం తపనపడే ఎమ్మెల్యే సురేంద్రబాబు కళాశాల ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సర్పంచు పదవి పై పలువురు తెలుగు తమ్ముళ్లు పోటీకి ఆసక్తి..!!

## యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని లోకేష్ పిలుపు..!!

## తెలుగు తమ్ముళ్లు గ్రూపులు విడనాడి... ఐక్యత రాగం పలికేనా?

## ఈసారి అయినా సర్పంచ్ పదవి టిడిపికి దక్కేనా?




**జి.కొండూరు:( డిసెంబర్ 08, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఒకవైపు సర్పంచు ఎన్నికలపై తెలంగాణ రాష్ట్రంలో.... ఇప్పటికే ధూమ్.... ధామ్ గా ఎన్నికల ప్రచారం జరుగుతుంది. ఏపీ రాష్ట్రంలో కూడా గ్రామపంచాయతీ ఎన్నికలపై మూడు నెలల ముందే జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఏపీ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ... ఆయా పార్టీ నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య చర్చోప చర్చలు జరుగుతుండడం విశేషం...! ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికలు మూడు సంవత్సరాలు కి ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉండాలనే ఉద్దేశంతో... ఎమ్మెల్యే,ఎంపీలకు చేయవలసిన పనులు గురించి దశా... దిశా నిర్ణయిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రివర్యులు నారా లోకేష్ ఇప్పటికే పార్టీ కేడర్ కు చెప్పి ఉన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులను, వచ్చే పంచాయితీ ఎన్నికల్లో..... ఈజీగా అత్యంత పంచాయతీలను దక్కించుకోవచ్చని, ప్రతి గ్రామస్థాయి నాయకుడు ఆశ పడుతున్నాడు. పంచాయితీ ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రమైన జి.కొండూరులో.... ఈసారి అయిన గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని టిడిపి కైవసం చేసుకోవాలని, తెలుగు తమ్ముళ్లు గట్టి పట్టుదలతో ఉన్నారు. గత ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్సీ మహిళా అభ్యర్థి మండల అరుణ, సర్పంచ్ గా ఎన్నికల్లో విజయం సాధించారు. ఆమె విజయం సాధించడానికి నేటి ఎమ్మెల్యే శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆనాడు వైకాపా ఎమ్మెల్యేగా ఉండటం వలన ఆమె విజయానికి దోహదపడ్డారు. ఆనాడు తెలుగుదేశం పార్టీలో తెలుగు తమ్ముళ్లలో ఐక్యత లేకపోవడం వలన, విజయం సాధించలేకపోయారు. ఈనాడు శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఉండడంతో గ్రామ సర్పంచు పదవి ని ఎలాగైనా దక్కించుకోవాలని పట్టుదలతో.... తెలుగు తమ్ముళ్లు ఆశతో ఎదురుచూస్తు న్నారు. ఈ తరుణంలో తెలుగు తమ్ముళ్లు వచ్చే పంచాయతీ ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు విడనాడి...ఐక్యత రాగంతో అందరూ ఒక తాటిపైకి వచ్చి సర్పంచు పదవిని కైవసం చేసుకుంటారా? లేక గ్రూపుల కుంపటిలో మరలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అప్పగిసారా? తెలియాలంటే వేచి చూడా ల్సిందే...!! టిడిపి తమ్ముళ్ళు మాలో గ్రూపులు లేవని చెబుతూనే, ఇప్పటివరకు గతంలో జరిగిన అనేక కార్యక్రమాలే దానికి నిదర్శనంగా చెప్పవచ్చు. గ్రామ సర్పంచు పదవి కోసం టిడిపి సీనియర్ నాయకులు అలాగే యువత పోటీ చేసేటందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు అనేక మందికి నామినేటెడ్ పోస్టులు కొందరుకు భర్తీ చేయడం జ రిగింది. అలాగే గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులుగా ఉ య్యూరు వెంకట నరసింహారావు ఉన్నారు. గతంలో ఎం పీపీగా బాధ్యతలు చేపట్టి ఉన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ చైర్మన్.. టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా పలు పదవులు పొంది ఉన్నారు. ఆయన సర్పంచు కి పోటీ చేయకపోయినా ఆయన కుమారుడు ఉయ్యూరు శేఖర్ కానీ, ఆయన సతీమణి నాగలక్ష్మి కానీ, అవకాశం ఇవ్వాలని,కోరే అవకాశాలు లేకపోలేదు. అలాగే టిడిపి మరొక నాయకుడు పజ్జూరు రవికుమార్( వెంకయ్య),ఆయన టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా గతంలో పదవి బాధ్యతలు చేశారు. అలాగే ఆయన సతీమణి పజ్జూరు అంజన గ్రామ సర్పంచ్ గా గతంలో బాధ్యతలు నిర్వహించారు. మరలా రెండోసారి తన కుటుంబానికి పోటీ చేసేటందుకు అవకాశం ఇవ్వాలని కోరే పరిస్థితి లేకపోలేదు. అలాగే మరొక టిడిపి యువనేత అంకెం సురేష్ మొదట నుంచి టిడిపి పార్టీ బలోపేతం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారు.ఏనాడూ పదవులు ఆశించలేదు. యువతలో ఈయనకు మంచి ఆదరణ ఉంది. అలాగే ఈయన సతీమణి అంకెం ఇందిరా ప్రియదర్శిని టిడిపి మహిళా నాయకురాలుగా, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రస్తుతం బాధ్యతలు చేపట్టారు. వీరు సర్పంచు పదవికి ఆశించకపోతే.... యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే ఒక వర్గం పజ్జూరు వెంకటేశ్వరరావు ( బుల్లి)కి పేరు సూచించే అవకాశాలు ఉన్నాయి. అలాగే రెండో వర్గం ప్రస్తుత గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్ ఈయన టిడిపి యువనేతగా మంచి కార్యక్రమాలు చేపట్టారు. ఈయన సెంటర్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ....యువనేత గా గుర్తింపు పొందారు. సర్పంచ్ గా ఇతని పేరు సూచించే అవకాశం ఉంది. అలాగే మరొక నాయకులు మండాది కోటేశ్వరరావు సర్పంచు పదవిని ఆశిస్తున్నారు. ఏది....ఏమైనా తెలుగు తమ్ముళ్ళు గ్రూపు రాజకీయాలు, వర్గ రాజకీయాలు మాని అందరూ కలిసి ఐక్యత రాగంతో ఈసారి అయినా గ్రామ సర్పంచు పదవి ని కైవసం చేసుకుంటారో....? లేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అప్పగిస్తారో...? తెలియాలంటే కొన్ని నెలలు ఆగవలసిందే... అప్పటివరకు వేచి చూద్దాం..!!!!

# స్ట్రీట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్ ప్రత్యేక సేవా కార్యక్రమాలు - పిల్లల సమగ్ర అభివృద్ధికి మద్దతు



**తాళ్లపూడి,డిసెంబర్8, ప్రజాజ్యోతి న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుటాల పాఠశాలలో స్ట్రీట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్ హైదరాబాద్, సి ఎమ్ ఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ పాఠశాల విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఒకే రోజు ఐదు విభిన్న రంగాల్లో కార్యక్రమాలు చేపట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకత ను ఇచ్చింది.ఈ సేవాకార్యక్రమాల్లో విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంచడానికి. ఖేల్ ఉజ్వల్ ద్వారా క్రీడా సామగ్రి పంపిణీ చేసారు. డిజిటల్ రక్షా కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ మరియు ఆన్‌లైన్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే, చైతనహౌర్ ద్వారా ఫిజికల్ ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను వివరించారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే గ్రీన్ ఇంప్రెషన్ కార్యక్రమంలో కాలుష్యం అనే అంశంపై విద్యార్థులతో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు, చివరగా విద్యా సహాయ ద్వారా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సహాయపడే ఎగ్జామ్ కిట్‌లు అందించారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారి భవిష్యత్తుకు తోడ్పడే విధంగా ఈ కార్యక్రమాలను స్ట్రీట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్ నిర్వర్తించింది .పాఠశాల సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాలువిజయవంతంగా పూర్తయ్యాయి. సమాజ అభివృద్ధి పట్ల తన అంకిత భావాన్ని చూపిస్తూ, స్ట్రీట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్, ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉందని టీం లీడ్ రాజేశ్వరి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం ఎంపీపీ శ్రీ సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సామాజికకార్యక్రమాలు నిర్వహించాలనే ఆలోచన రావడం శుభసూచకం అని స్ట్రీట్ కాస్ వారి సేవలను కొనియాడారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కి 5000 రూపాయలు విరాళం అందించారు. గ్రామానికి చెందిన కరిబండి అంజిబాబు 5000 రూపాయలు విరాళం అందించారు. మరియు పోలవం ఎంపీపీ, మరియు పోలవరం ఎం ఈ ఓ 2 , ప్రధానోపాధ్యాయులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం లో భాగం గా మధ్యాహ్న భోజనం లో వంట రుచి పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ పాఠశాల లో అన్నీ సదుపాయాలను విద్యార్థులు సద్వినయోగం చేసుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# R M P డాక్టర్లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని డిమాండ్

## జైభీమ్ రావ్ భారత్ పార్టీ రిలే నిరాహార దీక్షకు R M P డాక్టర్ల సంఘీభావం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...**రాష్ట్ర ప్రభుత్వం R M P డాక్టర్ల సేవలను గుర్తించి, వారికి ప్రత్యేక గుర్తిం పునిస్తూ తక్షణమే జీవో విడుదల చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ. అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ నెరవేరేవరకు తమ నిరసన కొనసాగుతుందని పార్టీ స్పష్టం చేసింది.జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి ప్రస్తుత హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు, పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ఆధ్వర్యంలో పామిడి మండలంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు ఈరోజు (8-12-2025 సోమవారం) అపూర్వ సంఘీభావం లభించింది.ఈ దీక్షకు R M P డాక్టర్ల అసోసి యేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులు మస్తానయ్య మరియు అసోసియేషన్ సభ్యులైన R M Pడాక్టర్లు హాజరై జైభీమ్ రావ్ భారత్ పార్టీ చేపట్టిన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ వ్యాఖ్యలు:ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ మాట్లాడుతూ... ఆర్ఎంపీ డాక్టర్లు మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తించాలి. వారికి తగిన గుర్తింపునిస్తూ, వారి వృత్తిని భద్రపరిచే విధంగా ప్రత్యేక జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ డాక్టర్ల సేవలను గుర్తించి, న్యాయం చేసేవరకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో మండలాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగుతూనే ఉంటుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ సంఘీభావంతో ఈ దీక్ష మరింత బలంగా ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ. మహిళా జిల్లా అధ్యక్షురాలు గంట సరస్వతి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు పామిడి లక్ష్మి జిల్లా కోకన్వీనర్ నారాయణ. జిల్లా కన్వీనర్ సాకే వన్నూరు స్వామి. తాడిపత్రి ఇన్చార్జ్ చుట్టా ప్రసాద్. భారతీయ బిమ్ సేన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జైభీమ్ రామంజినేయులు గుంతకల్ ఇంచార్జ్ మహేష్, వెంకటేష్ జైభీమ్ యువజన సంఘం సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# వైసిపి మీద విమర్శల వర్షం కురిపించిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి

**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి సోమవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో టిటిడి ఛైర్మన్లుగా నాస్తికులను, అన్యమతస్తులను నియమించారని, హిందూ మత వ్యతిరేక భావాలు కలిగిన వారు ఆలయ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరించారని విమర్శించారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటీవల విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పరకామణీ చోరీ విషయాన్ని చిన్న చోరీ అనడం అవివేకమన్నారు. ఈ చోరీ విషయం బయటకు రాకుండా అతని ఆస్తి రాయించుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీ యత్నానికి ప్రయత్నించడం దుర్మార్గమని ఆరోపించారు. అదే విధంగా చిత్తూరు, కర్నాటక డైరీ లను వదిలి తిరుమల లడ్డు కోసం కాశ్మీర్ లోని బోలే బాబా డెయిరీ నుండి కల్తీ నెయ్యి విక్రయించారని విమర్శించారు. అదేవిధంగా ఈ కేసు విచారణలో వున్న సిబిఐ అధికారులు గోపీనాథ్ జెట్టి, కృష్ణయ్యలను, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల విషయంలో డిఐజీ కోయ ప్రవీణ్ ను అమర్యాదగా మాట్లాడటం అవివేకమన్నారు. కాగా పలు కేసులలో పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జోగి రమేష్, కొండారెడ్డి లాంటి వారిని అమాయకులని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. మూడు రాజధానుల విషయంలో విలేఖరులు ప్రశ్నిస్తే దాటవేత ధోరణి చూస్తే ఆయనకే ఆయన పాలసీ మీద నమ్మకం లేనట్లుందని తెలిపారు. గత ప్రభు త్వంలో క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ ను నాశనం చేసిన జగన్ నేడు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతున్నారని ఆరోపించారు. ప్రజలు అతని మాటలు నమ్మరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షామీర్ బాష, టప్పా మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎంపీ తలారి రంగయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కుందుర్పి వైసీపీ నేతలు.

**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి).డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నందు సమన్వయ కర్త మాజీ ఎంపీ తలారి రంగయ్యను కుందుర్పి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.నిన్నటి రోజున వైసీపీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన వివిధ పార్టీ పదవులలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఈ.రాము,ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శిగా జి.నాగరాజు నియమితులైన సందర్భంగా వారు వివరిస్తూ తమకు పార్టీలో సముచిత స్థానం కల్పించి,నూతన బాధ్యతలు అప్పగించినందుకు గాను మాజీ ఎంపీ రంగయ్యకు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా,మాజీ ఎంపీ తలారి రంగయ్య నూతనంగా పదవులు చేపట్టిన నాయకులను అభినందించారు.పార్టీ పటిష్టతకు అందరూ సమష్టిగా కృషి చేయాలని,క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.మరియు వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా మండలంలోని పలు సమస్యలపై కూడా ఎంతగానో పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులు ఈ.రాము,మరియు జి.నాగరాజు అంతేకాక మండల అభివృద్ధి కొరకు పార్టీలో ఎంతో మెరుగ్గా పనిచేశారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఈ.రాము, మరి యు ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి జి.నాగరాజు, తిప్పే స్వామి,అన్వేష్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఏకగ్రీవమైన తాళ్లపూడి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నిక





**తాళ్లపూడి, డిసెంబరు 8,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్ని క ఏకగ్రీవం అయ్యింది మండల గౌరవఅధ్యక్షుడు గా గానుగుల వరహాలు అధ్యక్షుడు పట్నాల సతీష్,ఉపాధ్యక్షుడుగా పట్నాల సూరిబాబు,సెక్రటరీ గా కడలి కిరణ్ కుమార్,కోశాధికారిగా ముత్తోజు మురళీగాఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా సెక్రటరీ కడలి కిరణ్ కుమార్ మాట్లాడుతూ. .ఎన్నిక ఏకగ్రీవం కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.మా విశ్వబ్రా హ్మణ సంఘాన్ని సంఘ సభ్యులు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన మండల విశ్వబ్రాహ్మణ బంధువులకు ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స తీసుకుని, ప్రస్తుతం లేవలేని స్థితిలో విశ్రాంతి తీసుకుంటున్న తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామానికి చెందిన పట్నాల చిరంజీవిని పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని మండల విశ్వబ్రాహ్మణ సంఘం తరుపున సుమారు 10000 /-రూపాయలు మండల విశ్వబ్రాహ్మణ సంఘం బంధువుల సహకారంతో అందించడం జరిగినది అని సెక్రటరీ కడలి కిరణ్ కుమార్ తెలియ పరిచారు

# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన: షేక్ మొహమ్మద్ ఇక్బాల్ :



**శిరివెళ్ళ :-డిసెంబర్ 8 - ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రూ.50,000 విలువైన స్టడీ మెటీరియల్ మరియు అహుజా సౌండ్ సిస్టంను రాయలసీమకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి శ్రీ షేక్ మొహమ్మద్ ఇక్బాల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు , ఉపాధ్యాయులు , విద్యార్థులకు ఇలాంటి సహాయం అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకరంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని - విద్యార్థులు , సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు..!

## పీజీఆర్ఎస్ లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలకు ఆదేశం

## ఇరువురి సస్పెన్షన్, ఇద్దరికి చార్జ్ మెమోలు జారీ

## అర్జీదారులకు సరైన సమాధానాన్ని అందించండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్



**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా, సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేసినా.. ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అర్జీల పరిష్కారంలో క్రింది స్థాయి సిబ్బంది ఎలాంటి డాక్యుమెంట్లను అప్లోడ్ చేస్తున్నారన్న విషయాన్ని సంబంధిత పై అధికారి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏదైనా నిర్లక్ష్యం జరిగితే కిందిస్థాయి సిబ్బందితో పాటు, జిల్లా స్థాయి అధికారి కూడా బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కావున ప్రతి క్షేత్రస్థాయి, జిల్లా స్థాయి అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్యం కారణంగా ఇరువురి సస్పెన్షన్, ఇరువురికి చార్జీ మెమోలు, ఒకరిపై చర్యలు. కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ.ఇరువురికి చార్జీ మెమోలు, ఒకరిపై చర్యలు.సింహాద్రిపురం కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి, అలాగే ఏడి సర్వే, ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్ లకు చార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మం డలం ఎస్.హెచ్.ఓ. పై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# బ్రహ్మసముద్రం మండల జనసేన నాయకుల ప్రత్యేక సమావేశం!

## కళ్యాణదుర్గం జనసేన ఇంచార్జ్ శ్రీ బాల్యం రాజేష్ సమక్షంలో మండల జనసేన నాయకుల సమావేశం.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 8,( ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణ దుర్గం లో జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ సమక్షంలో బ్రహ్మసముద్రం మండల జనసేన నాయకులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రాబోయే మండల కమిటీల గురించి,గ్రామ కమిటీల గురించి,క్రియా శీలక సభ్యత్వాల గురించి,స్థానిక సంస్థల ఎన్నికల గురించి మరియు పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో బ్రహ్మసముద్రం మండలంలోని గ్రామ స్థాయి, పంచాయితీ,మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేసిన ఎఫ్రాయుమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్



**తాళ్లపూడి,డిసెంబర్ 8,ప్రజాజ్యోతి న్యూస్ :** కతూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం పశివేదల గ్రామంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు బిషప్ జోసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బాలరాజు, ఎఫ్రాయుమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ విలియమ్స్, మనష్షే బాబు, అంతర్జాతీయ సువార్తకులు జి మధుబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాదాపు 300 మందికి పైగా పేదవారికి దుప్పట్లు, వస్త్రాలు విలియమ్స్ అందజేశారు.

# ఘనంగా జరిగిన అంతర్జాతీయ ప్రతిభవంతుల దినోత్సవం



**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాజీ ఎంఈఓ గడియారం శేషశర్మ సోమవారం స్థానిక హౌసింగ్ బోర్డు లోని భవిత కేంద్రం లో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గడియారం శేషశర్మ మాట్లాడుతూ దివ్యంగుల అభివృద్ధికి తల్లి తండ్రుల పాత్ర చాలా కీలకమైనదని, తల్లి మొదటి గురువని భవిత కేంద్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి ముందు ఉంటానని వివరించారు. ఈ సందర్భంగా గడియారం శివ కళ మాట్లాడుతూ దివ్యంగులను దేవుడు మనకు ఇచ్చారంటే మనం మాత్రమే ఈ పిల్లల్ని భరించగలమని, పిల్లల అభివృద్ధికి ఉపాధ్యాయుల తో పాటు తల్లి సహకారం ఎంతో అవసరమని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం ఉపాధ్యాయురాలికి మంచి సేవ భావం తో, విద్య బుద్ధులు, క్రమశిక్షణ నేర్పిన సంగీతకు శివ కళ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఏపీహెచ్ బి కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురివిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ ఉస్మాన్ అలీ, భవిత ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి, సాయి సుధా దివ్యంగులకు గిఫ్ట్స్ స్పాన్సర్ చేశారు. మాజీ ఎంఈఓ శేష శర్మ దివ్యంగుల దినోత్సవానికి భోజనాలు, కేశవరెడ్డి షామియానా, కుర్చీలు, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో దివ్యంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు ఈ సందర్భంగా గిఫ్ట్స్ ప్రధానం చేశారు.

# సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై సమరం



**తాళ్లపూడి,డిసెంబర్8,ప్రజాజ్యోతి న్యూస్ :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మరియు పోలవరం నియోజకవర్గం పోలవరం మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కలిసి తాళ్లపూడి డిసిసిబి బ్రాంచ్ నందు వర్కింగ్ ప్రెసిడెంట్ బొర్రా రామచంద్రం పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ దీర్ఘకాలిక డిమాండ్ల అయిన జీవో36, ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు వేతనం పెంచేలా సవరణ చేసి ఉద్యోగ విరమణ 65 ఏళ్లకు పెంచి ఐదు లక్షల రూపాయలకు తగ్గకుండా ఆరోగ్య బీమా కల్పించి 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేసి నిబంధనల ప్రకారం బదిలీలు చేసే విధంగా ఈ సమస్యల పై పరిష్కారానికై పోరు బాట పట్టామని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు. జే.ఏ. సీ పిలుపుమేరకు ఈనెల ఆరవ తారీఖున మొదలైన ఆందోళన కార్యక్రమం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలలో అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు ఈ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు జనవరి 4వ తారీఖు వరకు అన్ని బ్రాంచ్ లలో విధులకు హాజరవుతామని జనవరి 5వ తారీఖున విజయవాడలో మహా ధర్నా నిర్వహించి రిలే నిరాహార దీక్షలు కూడా చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెక్రటరీలు కె,గంగాధర రావు, పోచారావు, దుర్గాప్రసాద్. శేఖర్ శ్రీనివాసరావు,చిన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు

# కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా సహకార సంఘం ఉద్యోగులు ధర్నా



**శిరివెళ్ళ : డిసెంబర్ 8. ప్రజా జ్యోతి న్యూస్** -మండల కేంద్రంలోని కెడీసీసీ బ్యాంక్ ఎదురుగా సహకార సంఘ సీఈవోలు సిబ్బంది ఉద్యోగులు సోమవారం ధర్నా చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవోల యూనియన్ నేత కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రుద్రవరం శిరివెళ్ళ కంబలూరు యాలూరు బోయలకుంట్ల గోస్పాడు తదితర గ్రామాలలో ఉన్నటువంటి, సీఈవోలు సహకార సంఘ ఉద్యోగులు ధర్నా నిర్వహించి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రేణుక, అసిస్టెంట్ మేనేజర్లు సుబ్బరాయుడు, ప్రియలత లకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ యూనియన్ నేత కాణాల దస్తగిరి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం న్యాయబద్ధమైన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సీఈఓ లు మహబూబ్ బేగ్, అక్తర్ హుస్సేన్, భాస్కర్, జనార్ధన్, అన్వర్ మరియు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలంటూ ఆందోళన




**కాకినాడ జిల్లా డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** ప్రత్తిపాడు డిసిసిబి బ్యాంక్ వద్ద సొసైటీ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాల్లోని ఒమ్మంగి, లంపకలోవ ,ధర్మవరం, కిర్లంపూడి పిఎసిఎస్ ల ఉద్యోగులు ఆందోళన కార్యక్రమంలో నిర్వహించారు. ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపు మేరకు సహకార సంఘాల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాలుగు గంటల పాటు నల్ల బ్యాడ్జీలు ధరించి సొసైటీ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. జీవో నెంబర్ 36ను వెంటనే అమలుపరిచి అమలు చేయాలని జివో నెంబర్ 36న అమలపరిచి జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని. సామర్థ్యం నుంచి జీతాలు సంబంధం లేకుండా డిఎల్ఎక్స్ ఆప్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆందోళనకు డిసిసిబి బ్రాంచ్ మేనేజర్లు పీవీ కుక్కుటేశ్వరావు, పివి రమణ సూర్యం మద్దత్తు పలికారు. ఈ ఆందోళనలో సొసైటీ సీఈవోలు నిమ్మల గణేశ్వరరావు, ఒమ్మి కృష్ణమూర్తి, పసుపులేటి ఏసురత్నం, పంపన వెంకట రమణ, సొసైటీ సిబ్బంది సుంకర రామారావు, బుర్రె అప్పారావు, అడ్డాల శ్రీను, నారాయణరావు, విజయ్, శివకుమార్, బోద రాజు,సుంకర సురేంద్ర, బోడా శివ తదితరులు పాల్గొన్నారు.


# ఎస్పీ పర్యవేక్షణలో తొమ్మిది రోడ్ సేఫ్టీ బృందాల ఏర్పాటు



**బాపట్ల డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లా రహదారుల్లో సురక్షిత ప్రయాణం కోసం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో తొమ్మిది ప్రత్యేక రోడ్%-%సేఫ్టీ బృందాలు ఏర్పాటయ్యాయి. 19 పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఈ బృందాలకు డిపిఓలో శిక్షణ ఇచ్చారు. ప్రతి బృందంలో పోలీసులు, ఎన్‌హెచ్ సిబ్బంది, మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంద వాలంటీర్లు ఉండడం ప్రత్యేకత.జిల్లాలో మూడు జాతీయ రహదారులు ఉండటం వల్ల ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉందని ఎస్పీ పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ఓపెన్ డ్రింకింగ్‌లను అరికట్టడంతో పాటు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు సహాయం చేయడం ప్రధాన బాధ్యత అని వివరించారు. బృందాలకు రేడియం జాకెట్లు, టార్చ్‌లైట్లు, బాటన్లు పంపిణీ చేశారు.రెడ్డిపాలెం, కర్లపాలెం క్రాస్, మన్నం అపార్ట్‌మెంట్ వద్ద, బొల్లాపల్లి టోల్ ప్లాజా వంటి ముఖ్య ప్రాంతాల్లో బృందాలు విధులు నిర్వహించనున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో సంఘటనలను తగ్గించడమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు




**రాయచోటి డిసెంబర్ 08 ప్రజా జ్యోతి :** రాయచోటి నియోజకవర్గ కేంద్రం మరియు మండలాలలో ఉన్న ప్రభుత్వ భూములను, కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం లోనే గువ్వల చెరువు సంబేపల్లి మండలం లోని గుట్టపల్లి వరకు జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను, కొంతమంది భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని అన్నారు, ఇప్పటికే కొంతమంది దొంగ డాక్యుమెంట్స్ పేపర్లు తయారుచేసి, ఈ భూములు మావి అని ఇప్పటికే అనుభవంలో ఉన్న వారి నుండి డబ్బులు డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న, భూ కబ్జాదారులను ఇందుకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారుల పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకొని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, ఆంజనేయులు, సురేంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులనుదగాచేస్తున్నకేంద్రప్రభుత్వం కార్పోరేటర్లకువ్యవసాయరంగాన్ని అప్పజెప్పేందుకు కుట్ర



**రామాపురం డిసెంబర్ 08 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నట్టేట ముంచడానికి పూనుకొన్నదని, ఇలాంటి రైతు వ్యతిరేక ఆలోచనలు మానుకొని, అన్నంపెట్టే రైతు దివాళి తీసి ఆత్మహత్యలపాలుకాకుండా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుసంఘం ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్త నిరసనల కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రామాపురం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి 750 మంది రైతులని బలి తీసుకున్నదని, ఈ నూతన విత్తన, విద్యుత్తు 2025 బిల్లులు కార్పొరేట్లకు కొమ్ముకాయడానికేనని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతులపైన దయఉంచి, వారికి అవసరమైన విత్తనాలు,యూరియా, మందులు 90 శాతం సబ్సిడీతో సకాలంలో ఇవ్వాలని, వారు తీసుకున్నటువంటి క్రాప్ లోన్లన్నీ మాఫీచేసి వెంటనే కొత్త రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జగన్, ఆంజనేయులు, షబ్బీర్ భాష, లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బయ్య, రామానుజులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ రాజ్ పదోన్నతలు పారదర్శకం,ఆమోదయోగ్యం

- సుమారు పదివేల మందికి వివిధ స్థాయిలో పదోన్నతలు కల్పించడం గొప్ప విషయం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి వల్లనే ఇది సాధ్యమైంది
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్




**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,పంచాయతీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రిగా భాద్యతలు నిర్వహిస్తూ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమోషన్ చేపట్టిన విధానం ఆమోదయోగ్యం గా ,పారదర్శకంగా ఉందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు . సోమవారం నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖలో ఏళ్ల తరబడి పదోన్నతులు లేక ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసేవారన్నారు. వారి సమస్యను అర్థం చేసుకున్న పవన్ కళ్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి పదోన్నతులు కల్పించారు. గతంలో ఉద్యోగంలో ఏ స్థాయిలో చేరారో అదే స్థాయిలో రిటైర్ అయ్యేవారని దానిని పవన్ కళ్యాణ్ తిరగరాశారన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఈ పదోన్నతులు ఇచ్చేందుకు ఉద్యోగ సంఘ నాయకులను వారి చుట్టూ తిప్పించుకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము పోగు చేసుకునేవారని ఆరోపించారు. నిజాయితీ పరుడైన నాయకుడు బాధ్యతల్లో ఉంటే ఎలా ఉంటుందో పవన్ కళ్యాణ్ చేసి చూపారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాత్రుని పాపారావు , భూపతి అర్జున్ కుమార్ , కురాకుల మాధవ్ , చిట్టి భాస్కర్ రావు , మెట్ట అవినాష్ , కీర్తి సుశీల, తాటిరాజుల కూర్మారావు , బొట్ట శంకర్ యాదవ్ , కొబగాపు గౌతం , కె అనురాధ , ఆనాపు లత , మదురగుంట లక్ష్మీ ,వాడవలస సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహావిష్కరణకు జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులు కార్యకర్తలు తరలిరండి

### కొలిమి రామాంజనేయులు



**గుంతకల్లు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** అటల్ జి మరియు మోడీ జి సుపరిపాలన యాత్రలో భాగంగా ఈనెల 12వ తేదీ అనంతపురం నగరంలో గుత్తి రోడ్డు నందు భరతమాత ముద్దుబిడ్డ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఉన్న బిజెపి అనుబంధ సంఘాల గ్రామస్థాయి నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులుపెద్ద ఎత్తున తరలిరావాలని గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి కొలిమి రామాంజనేయులు పిలుపునిచ్చారు. రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం లో గుంతకల్లు పట్టణ కార్యాలయం నందు రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు సీనియర్ ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ ఇంచార్జ్ కొలిమి రామాంజనేయులు సోమవారం నిర్వహించారు. కొలిమి రామాంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన అటల్ జి మోడీ జి సుపరిపాలన యాత్రలో భాగంగా అనంతపురం నగరంలో గుత్తి రోడ్డు నందు ఉదయం 10. గంటలకు మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్ బిహారి వాజ్ పాయ్ నూతన విగ్రహావిష్కరణ సందర్భంగా ఈ యొక్క బృహత్తర కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల స్థాయి నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుపెద్ద ఎత్తున తరలి వెళ్లాలని రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశించినట్లు తెలియజేశారు. అలాగే ఈ యొక్క కార్యక్రమానికి కూటమి నాయకులు ఎమ్మెల్యేలను ఎంపీలను మరియు టిడిపి జనసేన ముఖ్య నాయకులను కుల సంఘాల నాయకులను పారిశ్రామికవేత్తలను స్థానికంగా ఉన్నటువంటి ప్రముఖులను అందరినీ కలిసి వారిని కూడా పార్టీ తరఫున ఆహ్వానించాలని అందుకు ముందస్తుగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాల్సిందిగా జిల్లా పార్టీ సూచించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, వాసం రవిబాబు, గుంతకల్లు రూరల్ అధ్యక్షులు అశోక్ నాయక్, సుపరిపాలన యాత్ర జన సమీకరణ విభాగ్ గుంతకల్లు అసెంబ్లీ ఇన్చార్జ్ కొలిమి రామాంజనేయులు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం శెట్టి విశ్వనాథ్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ గుర్రం సూర్యనారాయణ,రాష్ట్ర మాజీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి,ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జిఎం మహేశ్వర్, సీనియర్ నాయకులు జి.కృష్ణమూర్తి, పట్టణ కార్యదర్శి శివ శంకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కళావతి, మహిళా మోర్చా నాయకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాల పట్ల తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి




**గోపవరం డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం జేవీ భవన్ నందు ఏఐటీయూసీ ఏరియా సమితి సమావేశం ఈరోజు నిర్వహించడం జరిగినదిఈ సమావేశాన్ని ఉద్దేశించి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి,యల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ న నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా వయోజన ఓటింగ్ హక్కుతో ఒక రాజ్యాంగ సభ ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదం ఈ డిమాండ్ ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 ‘కార్మిక కోడ్స్’ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ ను కొనసాగింపుగా “శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026” పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మస్తాన్ ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ ఏఐటియుసి బద్వేల్ పట్టణ కార్యదర్శి ఈ నాగేష్ అట్లూరు మండల కార్యదర్శి నిత్య పూజ పోరుమామిళ్ల మండల కార్యదర్శి పిరయ్య గోపవరం మండల నాయకులు ఓబులేసు మినీ లారీ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ రవీంద్ర సుమో స్టాండ్ అధ్యక్షులు తంబి నాసర్ మరియు అన్ని రంగాల కార్మికులు పాల్గొనడం జరిగింది.

# కనబడుటలేదు



**ప్రజా జ్యోతి జిల్లాబ్యూరో సుబ్బు :**పకాశం జిల్లా ముళ్ళమూరు మండలం ఇంటిపేరు తాతపూడి తండ్రి పేరు.. మోదీష్ తల్లి పేరు.... నాగమణి గత సంవత్సరం ఫిబ్రవరి నెల నుండి ఈ అబ్బాయి కనబడటం లేదు కనుక తెలిసిన వారికి ఈ అడ్రస్ కి తెలియజేయగలరని ప్రార్థిస్తున్నాము కనుక తల్లిదండ్రి పరిస్థితి బాగాలేక ఇప్పుడు ఎతికే పరిస్థితి వచ్చింది ఎందుకనగా గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో వెళ్లిపోయిన అబ్బాయి ఎప్పుడైనా వస్తాడని ఆశతో ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు కనుక నా కొడుకు ఎక్కడున్నా ఇంటికి రావాలని తల్లిదండ్రి ఆరోపణ తల్లిదండ్రి ఆరోపణ కింద తెలిపిన అడ్రస్ నెంబర్కు నా కొడుకు కనిపించిన ఎడల తెలియజేయగలరని ప్రార్థిస్తున్నాము.....6304270475

# ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ప్రభుత్వ శాఖలలో ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఇస్తున్న జీతాలు చెల్లించాలి

### ఆర్టీసిలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ఔట్ సోర్సింగు ఉద్యోగులకు మేనేజ్ మెంట్ ద్వారా డైరెక్టుగా జీతాలుచెల్లించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 08 ప్రజా జ్యోతి :** ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగు లకు ప్రభుత్వ శాఖలలో ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఇస్తున్న జీతాలు చెల్లించాలని,ఆర్టీసిలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ఔట్ సోర్సింగు ఉద్యోగులకు మేనేజ్ మెంట్ ద్వారా డైరెక్టుగా జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగులందరికీ యూనిఫారం సప్లయి చేయాలని,.పియఫ్/ఇ.యస్.ఐ వర్తింపజేయాలని. ఏపియస్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినందున ఆర్టీసిలో పనిచేస్తున్న సుమారు 8000 మంది ఔట్ సోర్సింగు ఉద్యోగలకు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న స్కిల్డ్/సెమీస్కిల్డ్/అన్ స్కిల్డ్, డెటాఎంట్రీ ఇతర విభాగాల్లో ఉద్యోగులకు చెల్లించే జీతాలు మాదిరిగా ఆర్టీసిలో పనిచేస్తున్న అన్ని కేటగిరి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని, వారికి న్యాయం చేయాలని, అంతవరకు ఈ ఉద్యోగులందరికీ చెల్లించే జీతాలు కాంట్రాక్టర్లు ద్వారా కాకుండా ఆర్టీసి మేనేజ్ మెంటే జీతాలు చెల్లించాలని కోరారు ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కార్మికులు ఈ కాంట్రాక్ట్ విధానం వలన తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారు, కావున కార్మికులకు ఆర్టీసీ మేనేజ్మెంట్, ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రభుత్వశాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఇస్తున్న జీతాలు ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు కార్మికులకు కూడా చెల్లించేలా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీశక్తి పథకానికి ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కార్మికులు అన్ని విధాలుగా సహాయపడుతున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సలహాదారులు గజపతి, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, యూనియన్ జోనల్ కార్యదర్శి శేఖర్, జిల్లా అధ్యక్షుడు గౌరీ శంకర్, కార్యదర్శి సోమేశేఖర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# టీ20 అందుల కప్ విజేత దీపికకు ఘన సన్మానం




**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబరు 8:** ప్రపంచ అందుల టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించి విజయం సాధించిన కెప్టెన్ దీపికను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి శాలువా కప్పి సత్కారం చేశారు. మడకశిర ఎమ్మెల్యే రాజు ఎం.ఎస్. రాజు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి డి. శ్రీనాథ్, బీసీ సెల్ అధ్యక్షుడు బూదిపల్లి జయరాం పాల్గొని దీపికకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె విజయాన్ని యువతకు ప్రేరణగా పేర్కొన్నారు

# అసాంఘిక కార్యకలాపాల మీద కఠినంగా వ్యవహరించాలి

## - కడప జిల్లా ఎస్పీ

**డిసెంబర్ 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలి. మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలు పరిష్కారం చూపాలి. ప్రొద్దుటూరు పోలీస్ సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ దిశా నిర్దేశం చేశారు. గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, దాడులు ఉధృతం చేయాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొద్దుటూరు సబ్-డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించా లన్నారు. మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల ని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం తో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు.




గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల మరియు లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 'శక్తి' టీముల దే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురయ్యే ప్రాంతాలలో మ్యాపింగ్ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీట్లు నిర్వహించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల మేరకు కేసులు విచారణ చేయాలన్నారు. దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు.ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జిలు, హొటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి భావన, సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ ఔదార్యం!

**11న మధ్యప్రదేశ్ సీఎం శ్రీ మోహన్ యాదవ్ చేతులమీదగా 2వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ**

**మంత్రి కుమార్తె పేరుతో నిర్వహించే 'సంస్కృతి' సేవా సంస్థ ద్వారా రూ.98 లక్షలు వ్యయం!**

**నిరుద్యోగ యువతీ యువకులకు సివిల్స్, బ్యాంకింగ్ రంగాలలో ఉచిత శిక్షణ**

**అనంతపురం, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్ ప్రజాప్రతినిధిగా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తూనే.. తాను స్వయంగా 15 ఏళ్ల నుంచి నడిపే 'సంస్కృతి సేవా సమితి' తరపున విద్యార్థులు, నిరుద్యోగుల అభ్యున్నతికి కూడా బాటలు వేస్తున్నారు. ఈ క్రమంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే సుమారు 2వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందచేయబోతున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతుల మీదగా ధర్మవరం పట్టణంలో విద్యార్థులకు గురువారం ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో భాజపా అగ్రనేతలు పాల్గొనబోతున్నారు. ఈ సైకిళ్ల కొనుగోలుకు వైద్య ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని సంస్కృతి సేవా సమితి సుమారు రూ.98 లక్షల వరకు వ్యయం చేసింది. ఇదే నియోజకవర్గంలో 41 ప్రభుత్వ



పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు 2,087 మందికి అవసరమైన ఫీజు కింద రూ.2,60,875ను జిల్లా విద్యా శాఖ ద్వారా సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంత్రి గత వారం చెల్లించారు. అలాగే ధర్మవరంలోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను రూ.35 లక్షలతో నిర్మించారు.

**సేవా కార్యక్రమాల పరంపర...** సత్యకుమార్ తన కుమార్తె సంస్కృతి పేరుతో ఏర్పాటుచేసిన సేవా సమితి ద్వారా గత 15 ఏళ్ల నుంచి రకరకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి సేవా కార్యక్రమాలను ధర్మవరం నియోజకవర్గానికి కూడా విస్తరింప చేశారు. గడిచిన 18 నెలల్లో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలు మెరుగుపరిచారు.

**సివిల్స్, గ్రూపు-1, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ** సేవా సమితి ద్వారా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెంది డిగ్రీ పూర్తి చేసిన వారిలో ఉత్తమ ప్రతిభ కలిగిన సుమారు 25 మందిని ధర్మవరంలోనే సివిల్స్ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. రెండేళ్ల కాల పరిమితితో ఓ కోచింగ్ సంస్థ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలు కిందటేడాది సెప్టెంబరు నుంచి ప్రారంభమయ్యాయి. ఉచిత శిక్షణ, అన్ని ఖర్చుల కింద కలిపి రెండేళ్లకు కలిపి సుమారు కోటి వరకు వ్యయమవుతుంది.

**4,406 మందికి ఉద్యోగాల కల్పన! ..**ధర్మవరం నియోజకవర్గంలో కొద్దికాలం కిందట సంస్కృతి సేవా సమితి ద్వారా నిర్వహించిన 'మెగా జాబ్ మేళా' కార్యక్రమంలో 2,400 మంది ఉద్యోగాలు పొందారు. అలాగే స్కిల్ డెవలప్మెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారితో కలిపి ప్రతినెలా నిర్వహించిన మెగా జాబ్ మేళాల ద్వారా మరో 2,066 మందికి ఉద్యోగాలు లభించాయి. మరోవైపు నంద్యాల కేంద్రంగా ఎంపికచేసిన యువతీయువకులకు బ్యాంకింగ్ ఉద్యోగాల సాధన కోసం శిక్షణ ఇప్పిస్తున్నారు

**మంచినీటి సౌకర్యం ..**సంస్కృతి సేవా సమితి ద్వారా పాఠశాలలు, హాస్టళ్లలో 50 ఎల్పీహెచ్ ఆర్ఓ వాటర్ ప్లాంట్స్‌ను ఏర్పాటుచేశారు. ధర్మవరంలోని పోతుకుంట బీసీ కాలనీలో 2500 ఎల్పీహెచ్ సామర్థ్యంతో, కేతిరెడ్డి కాలనీలో 1000 ఎల్పీహెచ్ సామర్థ్యంతో ఆర్ ఓ ప్లాంట్లను రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటుచేశారు. అలాగే ధర్మవరంలోనే మంచినీరు కోసం 5 వాటర్ ఏటీఎంలను రూ.15 లక్షలతో సమకూర్చారు.

**ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు కృషి...**ఈ క్రమంలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల, ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటు, మరిన్ని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం ,ఇతర విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాల కల్పన తగిన సిబ్బంది ఉండేలా మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు.


# బ్రహ్మ సాగర్ నీటిలో మునిగిపోయిన రైతుల పంట పొలాలకు నష్టపరిహారం ఇవ్వాలి



**బద్వేల్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండల పరిధిలోని టేకూరు పేట, తోకలపల్లె సిరూస్థుపల్లె ఎర్రసాల తిమ్మారెడ్డి పల్లె దాసరి పల్లె కవ్వలకుంట్ల దుర్గాయ పల్లె దమ్మనపల్లె కొండుగారి పల్లె కొత్తూరు తదితర గ్రామాల రైతుల పట్టా భూములు దాదాపు 1200 ఎకరాలు పంట పొలాలు బ్రహ్మ సాగర్ నీటిలో మునిగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ పోరుమామిళ్ల సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య చెర్లో పల్లె మునక వాసుల కన్వీనర్ కల్లూరు రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పోరుమామిళ్ల పెద్ద చెరువు క్రింద మునక వాసుల రైతులు కలిసి బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా బ్రహ్మ సాగర్ నీళ్లు బద్వేల్ చెరువుకు నింపే క్రమంలో పోరుమామిళ్ల పెద్ద చెరువు క్రింద తొమ్మిది గ్రామాలు 1200 ఎకరాలు సన్నకారు చిన్నకారు రైతులు పట్టా భూములు నీళ్లలో మునిగిపోతున్నాయి ఇప్పటివరకు పరిపాలించిన ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వందలాదిమంది రైతులు నష్టపోతున్న వారి భూముల సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా రైతుల పొలాలలోకి నీళ్లు వదిలేస్తున్నారని అన్నారు చెరువు కు ఆనకట్ట లేకపోవడం చెరువు కెపాసిటీ మించి నీళ్లు వదులుతున్నారు 1200 ఎకరాలు పంట పొలాలన్నీ మునిగిపోతున్నాయి 12 గ్రామాల రైతులు పండించిన పంటలు ప్రతి ఏడాది కోట్ల రూపాయలు రైతులు పండించిన పంటలు.మునిగిపోతున్నాయి బద్వేల్ చెరువుకు నీళ్లు నింపాలని అధికార పార్టీ నాయకులకు ఆశ ఉన్నది తప్ప పోరుమామిళ్ల చెరువు క్రింద 1200 ఎకరాల రైతులు నట్టేట్లో మునిగిపోతున్నారు వారి కి నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని చిత్తశుద్ధి ఏమాత్రం కనిపించడం లేదన్నారు కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ వీరభద్రుడు చెర్లోపల్లె మునక వాసుల సంఘం కమిటీ సభ్యులు అబ్బిరెడ్డి పోల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా చక్రపాణి ఉమా

## అభినందించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



**గోపవరం డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ గోపవరం అర్బన్ లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా 34,వ వార్డు కౌన్సిలర్ చక్రపాణి ఉమాను నియమిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు వారి కుటుంబ 34, వార్డ్ ఇంచార్జ్ పూనిపర్తి అనిల్ కుమార్ రాజు తెలిపారు, సోమవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి, నియోజకవర్గ మాజీ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి, సాయిరాం దొడ్ల డైరీ అండ్ టీ స్టాల్ యజమాని పాపిశెట్టి వీరాంజనేయులు (అంజి) తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి చక్ర పాణి ఉమా ను శాలువా పూలమాలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు, అనంతరం వంకెల పెద్ద పోల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నిరుపేద ప్రజల అందరికీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు, కూటమి ప్రభుత్వంలో ప్రజలు, వ్యాపారస్తులు ఏ ఒక్కరు కూడా సంతోషంగా ఉన్న దాఖలాలు లేవన్నారు మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ప్రజలకు సువర్ణ పరిపాలన అందజేస్తారన్నారు,ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి గా నియమితులైన చక్రపాణి ఉమా మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పలువురు నాయకులు తమకు రాష్ట్రస్థాయిలో పదవి రావడానికి కృషి చేయడం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని ఆమె తెలియజేశారు, వైఎస్ఆర్సిపి పార్టీకి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు చక్రపాణి ఉమా కు అభినందనలు తెలియజేశారు.

# ముచర్లపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలి.



## తహసీల్దార్ కు విన్నవించిన వైసీపీ నాయకులు,గ్రామస్తులు.

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ :డిసెంబర్ 8,( ప్రజా జ్యోతి). :** శెట్టూరు మండలం కన కూరు గ్రామపంచాయతీ లో ఉన్న ముచర్లపల్లి గ్రామాన్ని పంచాయతీ గా గుర్తించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రములో తహసీల్దార్ ఈశ్వరమ్మకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.ముచ్చర్లపల్లి గ్రామానికి అతి సమీపంలో ఉన్నటువంటి గ్రామాలు,చౌళురు, మల్లేటిపురం,ఈ రెండింటిలో ఒక గ్రామాన్ని మా గ్రామం చేర్చి,ముచ్చర్లపల్లి గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ రెండు గ్రామాలను చేర్చలేని పక్షంలో ముచ్చర్లపల్లి పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టూరు మండలం ఎంపీపీ సోమనాథ్ రెడ్డి,మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంత రాయుడు,సర్పంచ్ ఆవేరి వెంకటేశులు,ఎంపీటీసీ నాగమణి ప్రహల్లాద,కళ్యాణదుర్గం తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు వాల్మీకి విజ య్ కుమార్, వాల్మీకి మాదయ్య,బోయ జయరాములు,వీరనాగప్ప, మెంబర్ రంగప్ప,శాంతి కుమార్, చిత్తరంజన్ చిత్రలింగ,యు.ఆంజనేయులు,మరియు ముచ్చర్లపల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పామిడిలో 20 ఏళ్ల తర్వాత వాసవి మాల ధారణ

## - ఆర్యవైశ్య యువజన సంఘం శుభారంభం

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి పట్టణంలో గత ఇరవై సంవత్సరాలుగా కనిపించని వాసవి మాల ధారణ సంప్రదాయాన్ని ఈ రోజు మళ్లీ పునరుద్ధరించారు. కొత్తగా ఏర్పాటైన ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులు, మహిళలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మాలలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ"మన ఆర్యవైశ్య కులదైవమైన వాసవి అమ్మవారి మాల ధరించడం మా సమాజ ఐక్యతకు సంకేతం. పూర్వం నుంచి ఉన్న ఆచారాన్ని మళ్లీ ప్రారంభించడం మా అదృష్టం. పామిడి పట్టణంలో మళ్లీ భక్తి పూర్వక వాతావరణం నెలకొన్నందుకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.అనేక కుటుంబాలు పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని వాసవి అమ్మవారిని పూజిస్తూ, మాలలు ధరించటం ద్వారా సంప్రదాయానికి మరల ప్రాధాన్యం తీసుకువచ్చారు.స్థానికులు ఆర్యవైశ్య యువజన సంఘం ఈమంచిసంప్రదాయాన్ని మళ్లీ ప్రజల్లోకి తీసుకువచ్చినందుకు అభినందనలు తెలియజేశారు.

# నెల్లూరులో 100 పడకలతో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం

## లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానం



**డిసెంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ):** నెల్లూరు నగరంలో 100 పడకలతో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరండ్లజే వెల్లడించారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ప్రశ్నలకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. %జుూ×% లబ్ధిదారులకు వైద్య సేవలను అందించడానికి నెల్లూరు జిల్లాలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి మార్చి 2019లో ప్రభుత్వం ఆమోదం తెలిపిందనేది నిజమేనా అని ఆరా తీశారు. ఆసుపత్రి కోసం జరిగిన భూసేకరణ, సిబ్బంది వసతి గృహాల కోసం అదన ంగా ఒక ఎకరం భూమిని కేటాయించడం వాస్తవమేనా అని సమాచారం అడిగారు. టెండర్ ప్రక్రియ ప్రారంభంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలు, హాస్పిటల్ నిర్మాణానికి పట్టే సమయం వంటి వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి సుశ్రీ శోభా కరండ్లజే సమాధానం ఇచ్చారు. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండు 100 పడకల %జుూ×% ఆసుపత్రులను ఏర్పాటు చేయడానికి "సూత్రప్రాయంగా" ఆమోదం తెలిపిందన్నారు. వీటిల్లో శ్రీ సిటీలో 100 పడకల ఆసుపత్రి విషయంలో, సిబ్బంది క్వార్టర్లతో సహా 5 ఎకరాల భూమిని సేకరించారని, దీనికి 27.06.2025న జరిగిన 196వ సమావేశంలో %జుూ×% కార్పొరేషన్ ఆమోదించిందన్నారు. ఇక నెల్లూరు కేంద్రంగా మరో 100 పడకల ఆసుపత్రిని %జుూ×జ% యాజమాన్యంలోని 2 ఎకరాల స్థలంలో నిర్మించనున్నారని వెల్లడించారు. ఇక్కడ సిబ్బంది క్వార్టర్ల కోసం అదనంగా 1 ఎకరాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ భూమి అనుకూలతలు, ఇతర అంశాలు, టెండర్ల ప్రక్రియపై %జుూ×జ% పరిశీలిస్తోందన్నారు.

# రక్తహీనతతో బాధపడుతున్న పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం చేయించిన ప్రాణదాత సేవా సమితి




## రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

**గుంతకల్లు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):** సోమవారం గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సిద్ధప్ప అను పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా పేషెంట్ తరపున వారు ప్రాణదాత సేవా సమితి సభ్యుడు హనుమంతు ని సంప్రదించగా ఓ పాజిటివ్ రక్తదాత దూదేకుల ముస్తఫా కి ఫోను చేయగా వెంటనే స్పందిం చి గుంతకల్లు గోపి బ్లడ్ బ్యాంక్ కొచ్చి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించిన రక్తదాత ఎన్ని పనులు ఉన్నా వదులుకొని వచ్చి రక్తదానం చేయడానికి వచ్చిన ఓ పాజిటివ్ రక్తదాత దూదేకుల ముస్తఫా కి ప్రాణదాత సేవా సమితి తరపున ప్రత్యేక దన్యవాద ములు తెలిపారు. రక్తదానంలో పాల్గొన్నవారు 108 సార్లు రక్తదాత తిప్పన్న, హస్సేన్, పరశురాం,హనుమంతు, బర్మశాల రఘు,రవిశంకర్, అది, రాజు,గఫూర్, ఏఎన్ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

## - స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

## - సమీక్షా సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్



**సరుబుజ్జిలి, ప్రజా జ్యోతి న్యూస్:** సరుబుజ్జిలి మండలం లోని పంచాయతీలలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ అన్నారు. సరుబుజ్జిలి మండల జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు , కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. కూటమి నాయకులతో కలిసికట్టుగా గ్రామాల్లో విస్తృతంగా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. జనసేన సభ్యత్వ నమోదు తదితర అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీ మోహన్ , ఉపాధ్యక్షులు తులగాపు ధనుంజయ , సంఘం శెట్టి రాజేశ్వర రావు , కార్యవర్గ సభ్యులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలి




**పోడూరు,డిసెంబర్ 8,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**డిసెంబర్ 31నుండిజనవరి 4వరకు విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కేతా గోపాలన్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరులో ఇందుర్తి నాగేశ్వరావు అధ్యక్షతన శాఖ సమావేశం నిర్వహించారు.ముందుగా సీఐటీయూ అఖిల భారత మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసమావేశానికి కేతా గోపాలన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లేబర్ కోడ్లు అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి చేయాలని సిఐటియు డిమాండ్ చేశారు.విశాఖపట్నం లో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు ఈ మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో చేసిన ఉద్యమాలు, పోరాటాలు పై సమీక్ష ఉంటుందని భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకుని కార్మికుల సమస్యలపై రానున్న కాలంలో ఉద్యమిస్తుందన్నారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడానికి ఆమోదించడం దుర్మార్గమన్నారు. కార్మికులకు చట్టపరమైన రక్షణ, కనీస వేతనం అమలు, నిర్ణీత పనిగంటలు లేకుండా పోతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం లేకుండా వేధింపులతో మహిళలకు రక్షణ లేని ప్రదేశాల్లో రాత్రి సమయాన పని చేయించే చర్యలు యాజమాన్యాలకు కట్టపెట్టడం దారుణమని విమర్శించారు. రానున్న కాలంలో కార్మికులు బానిసత్వంలోకి గెంట బడతారని, కార్మిక వ్యతిరేక కార్మిక కోడ్లను రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కె వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కొప్పర్తి నరసింహామూర్తి, తాళాబత్తుల గాంధీ, తేతలి వెంకటేశులు, శివటపు ఆంజనేయులు, గుబ్బల గంగాచలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేక చర్యలు



**గుంటూరు డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ప్రజల సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన (పిజిఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆర్థిక వివాదాలు, కుటుంబ సమస్యలు, మోసాలు, బెదిరింపులు, ఆక్రమణలు వంటి పలు అంశాలపై ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో విచారణ వేగవంతం చేసి వారికి చట్టపరమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పి, జి, ఆర్ ఎస్, సెల్ ద్వారా ప్రతి సోమవారం ఆన్లైన్‌లో ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపుతున్నామని, అక్కడికక్కడే ప్రజలకు నిర్ధారణ పత్రం అందిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంపై స్టేషన్లు సమర్పించే నివేదికలను కూడా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఫిర్యాదుదారుల సౌకర్యార్థం అర్జీలు రాయడంలో సహాయపడేందుకు శిక్షణ పొందిన పోలీసులు నియమించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులు, వీల్‌చైర్‌లో ఉన్న వారు ఇచ్చిన ఫిర్యాదులను సీసీస్ డీఎస్పీ మధుసూదన్ రావు స్వయంగా వెళ్లి స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జీ.వి. రమణమూర్తి, ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీస్ డీఎస్పీ మధుసూదన్ రావు, పిజిఆర్ఎస్ సీఐ బిలాలుద్దీన్ ఇతర అధికారి సిబ్బంది పాల్గొన్నారు.




**డిసెంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి ):**నెల్లూరు జిల్లా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా , జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు,, డిఆర్వో విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డి.పి.ఓ వసుమతి,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు రఘు రామ రాజు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పంచాయతీరాజ్ శాఖ యస్.ఈ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పాతిక సంవత్సరంలో పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిచే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## “చంద్రబాబుకి రైతులంటే కనికరం లేదా! - కాకాణి



**డిసెంబర్ 9 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, పాపిరెడ్డిపాళెం గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందంటూ మండిపడ్డ కాకాణి.లోటు ప్రాంతాల్లో నివసిస్తూ, జలమయమైన గ్రామాలు, కాలనీలలోని ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన కాకాణి.దిత్వా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న నారుమళ్లను, పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించిన కాకాణి.సోమిరెడ్డికి అవినీతి సొమ్ము దోచుకునేందుకు ఉన్న శ్రద్ధ, ఓట్లు వేసిన ప్రజలపై లేదంటూ విమర్శించిన కాకాణి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనమడుగు ధర్మయ్య, అలగర్ల రమణయ్య కుటుంబాలను పరామర్శించిన కాకాణి.జిల్లా రైతాంగంపై దిత్వా తుఫాను తీవ్రమైన ప్రభావం చూపించింది.కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు, రైతుల పొలాలు జలమయమై నారుమళ్లు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న కష్టాలను చూస్తుంటే కళ్ల వెంబడి నీళ్లు వస్తున్నాయి.కూటమి ప్రభుత్వం రైతులు పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుంది.ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఇవ్వకపోయినా, రైతులు సొంత డబ్బులు వెచ్చించి, విత్తనాలను కొని నారుమళ్లు వేసుకున్న పొలాలు వర్షాలకు దెబ్బతింటే, ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం దెబ్బతిన్న నారుమళ్ల రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించే ఆలోచన చేయడం లేదు. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి, ఆదుకోకుండా గాలికి వదిలేసింది. రైతులు యూరియా బస్తా కోసం 850/- రూపాయల నుండి 900/- రూపాయలు ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా, చంద్రబాబు ప్రభుత్వం రైతులకు యూరియా కార్డులను పంపిణీ చేసి, పరిమితి విధించింది.కూటమి ప్రభుత్వంలో పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, విత్తనాలు దొరకక, అవసరం మేర యూరియా అందించ కుండా, వర్షాలకు దెబ్బతిన్న నారుమళ్లకు నష్టపరిహారం ఇవ్వకుండా రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను చెయ్యి పట్టుకొని నడిపించాం. రైతులకు అవసరమైన ఎరువులను, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల ముంగిటనే అందించాం.జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో రైతులకు ప్రతి సంవత్సరం వైయస్సార్ రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయం 13,500/-రూపా యలు, 5 సంవత్సరాలు క్రమం తప్పకుండా అందిం చారు. ప్రతి సంవత్సరం 20వేలు పెట్టుబడి సహాయం అందిస్తానని 2 సంవత్సరాలకు 40 వేలు చంద్రబాబు రైతులకు బకాయి పడితే, 10వేలు చేతిలో పెట్టి “మమ” అనిపించాడు.వరదలు, భారీ వర్షాలు సంభవించినప్పుడు సబ్సిడీ విత్తనాలతో పాటు, పంట భీమా అందించి జగన్మోహన్ రెడ్డి గారు రైతులను అన్ని విధాలా ఆదుకున్నారు.చంద్రబాబు ప్రభుత్వం ప్రచార ఆర్బాటాలు తప్ప, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేకపోయింది. రాష్ట్రానికి కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.నారా లోకేష్ రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాల గురించి పట్టించుకోకుండా, విమాన సంస్థ ఇండిగో గురించి మాట్లాడటం చూసి, జాతీయ మీడియా ఏకీపారేస్తుంది. సోమిరెడ్డి నిద్రలేస్తే, అవినీతి సొమ్ము కోసం పాకులాడుతున్నాడు. సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు, రైతుల అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచన చేయడం లేదు. సర్వేపల్లి ప్రజలు, రైతులు సోమిరెడ్డిని పూర్తిగా మర్చిపోయారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడడం తప్ప, అభివృద్ధి గురించి పట్టించుకునే పరిస్థితిలో లేడని ప్రజలు నిర్ధారణకు వచ్చారు.చంద్రబాబు నారుమళ్లు దెబ్బతిన్న రైతాంగానికి వెంటనే సబ్సిడీ విత్తనాలు అందించాలి. భారీ వర్షాలకు సంభవించిన నష్టాన్ని అంచనాలు తయారు చేయించి, రైతులను త్వరగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రైతులతో పాటు, వర్షాలలో ఇబ్బందులు పడ్డ కుటుంబాలకు, చేనేత కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాంఅధికారం ఉన్నా, లేకున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు, రైతాంగానికి అన్ని విధాలా అండగా నిలుస్తుంది.

## స్వర్ణాంధ్ర లక్ష్యాలకు బాపట్లను సిద్ధం చేయాలి -కలెక్టర్



**బాపట్ల డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం పూర్తి పారదర్శకతతో అమలు కావాలని, స్వర్ణాంధ్ర విజన్ సాధనలో ప్రతి శాఖ కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో అన్ని స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు ముఖ్య సూచనలు చేశారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని, కూలీలకు తగిన ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం అస్సలు అంగీకరించబోదని చెప్పారు. మంజూరు చేసిన 10 పంచాయతీ కార్యాలయాలకు ప్రభుత్వం రూ.32 లక్షల చొప్పున ఆమోదించినందున ఆలస్యం లేకుండా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాల్లో చెరువులు, మురికివాహినులు, ఇంకుడు గుంతలు శుభ్రపరచి వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం యూరియా వినియోగం పెరిగిన నేపథ్యంలో క్షేత్రస్థాయి తనిఖీలు చేసి సమస్యలపై వివరమైన నివేదిక ఇవ్వాలని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రత్యేకంగా చెప్పారు. డిసెంబర్ లోపు 1 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం చేరేందుకు మిల్లులపై టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్‌ఎస్కేల్లో 1,000 టార్పాలిన్ పట్టలు పంపించామని, రైతులుకు తేమ యంత్రాలు, గోనెసంచులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చే రైతులు తమ గోనెసంచులు తెచ్చుకుంటే ప్రభుత్వం మద్దతు నగదు చెల్లిస్తుందని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో రైతులకు స్పష్టంగా వివరించాలని సూచించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, వ్యవసాయ శాఖ డిడీ అన్నపూర్ణ, మార్క్ఫెడ్ జిఎం అరుణశ్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాల పట్ల తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణం జేవీ భవన్ నందు ఏఐటీయూసీ ఏరియా సమితి సమావేశం ఈరోజు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి,యల్. నాగసు బ్బారెడ్డి 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు, పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రాత్మక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా “వయోజన ఓటింగ్” హక్కుతో ఒక “రాజ్యాంగ సభ”ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదం ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిం చారు. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 ‘కార్మిక కోడ్స్’ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా “శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026” పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మస్తాన్ ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ ఏఐటియుసి బద్వేల్ పట్టణ కార్యదర్శి ఈ నాగేష్ అట్లూరు మండల కార్యదర్శి నిత్య పూజ పోరుమామిళ్ల మండల కార్యదర్శి పిరయ్య గోపవరం మండల నాయకులు ఓబులేసు మినీ లారీ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ రవీంద్ర సుమో స్టాండ్ అధ్యక్షులు తంబి నాసర్ మరియు అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com